జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 152 విశాఖపట్నం | బుధవారం 16 ఫిబ్రవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00

# మరోసారి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ



- పంటలు నష్టపోయిన రైతన్నలకు రూ.542.06 కోట్లు
- మొత్తం 5,97,311 మందికి లబ్ధి
- అలాగే యంత్ర సేవా పథకం కింద మరో రూ.29.51 కోట్లు
- 1,220 రైతు గ్రూపులకు మేలు
- మొత్తంగా రైతులకు రూ.571.57 కోట్ల మేర ప్రయోజనం

అమరావతి: గతేడాది నవంబర్‌లో భారీ వర్షాలు, వరదలతో పంట నష్టపోయిన రైతన్నల ఖాతాల్లో ప్రభుత్వం మంగళవారం ఇన్‌పుట్ సబ్సిడీని జమ చేశారు. దీనివల్ల వర్షాలు, వరదలతోపాటు నేల కోత, ఇసుక మేటల కారణంగా పంటలు నష్టపోయిన 5,97,311 మంది రైతన్నలకు లబ్ధి చేకూరింది. మొత్తం రూ.542.06 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేశారు. అలాగే 1,220 రైతు గ్రూపుల ఖాతాల్లో వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద రూ.29.51 కోట్లను కూడా జమ చేశారు. ఇలా మొత్తం రూ.571.57 కోట్లను గుంటూరు జిల్లా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన 19.93 లక్షల మంది రైతన్నలకు అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ అక్షరాల రూ.1,612.62 కోట్లు కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మంత్రులు కురసాల కన్నబాబు, అవంతి శ్రీనివాస్, శంకరనారాయణ, ఏపీ అగ్రికల్చర్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. రైతన్నలకు అన్ని విధాలా అండగా ఉంటున్నాం. పంట నష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. రాయలసీమలో గ్రౌండ్ వాటర్ పెరిగింది. ఏపీలో అన్ని ప్రాంతాలు జలాశయాలతో (మిగతా 2లో..)



## ఏపీ కొత్త డీజీపీగా కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి

మరావతి: ఏపీ కొత్త డీజీపీగా కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్ రెడ్డి నియమితులయ్యారు. 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రస్తుతం ఇంటెలిజెన్స్ డీజీగా పనిచేస్తున్నారు. గతంలో విజయవాడ సీపీగా.. విశాఖ పోలీస్ కమిషనర్‌గా ఆయన పనిచేశారు. హైదరాబాద్ వెస్ట్‌జోన్ ఐజీగా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా పనిచేశారు. కీలక కేసుల్లో ముఖ్య భూమిక పోషించారు. సర్వీస్‌లో జాతీయస్థాయిలో రాజేంద్రనాథ్‌రెడ్డి గుర్తింపు పొందారు. **ప్రస్తుత డీజీపీ గౌతం సవాంగ్‌ను బదిలీ చేస్తూ జీఏడీకి రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.**

# రాజ్యసభ సీటుపై మళ్లీ ఊపందుకున్న ఊహాగానాలు..

## జగన్‌తో సమావేశమైన నటుడు అలీ



అమరావతి : ప్రముఖ సినీనటుడు, వైసీపీ నేత అలీ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎంతో సమావేశమయ్యారు. జగన్ అలీకి రాజ్యసభ సీటు ను ఖరారు చేస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో ఈ భేటీ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఇటీవల టాలీవుడ్ సమస్యల పరిష్కారం కోసం సీఎం జగన్‌ను కలిసిన పలువురు సినీ ప్రముఖుల్లో అలీ ఉండడం తీవ్ర చర్చనీయాంశమైంది. గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా ప్రచారం చేసిన అలీకి జగన్ తన ప్రభుత్వంలో స్థానం కల్పించనున్నారన్న వార్తలు వినిపించాయి. అందుకు తగ్గట్లే భేటీ ముగిసిన తర్వాత సీఎం జగన్ అలీతో ప్రత్యేకంగా మాట్లాడి.. మరో వారం రోజుల్లో మనం మరోసారి కలుద్దామని ప్రత్యేకంగా చెప్పారు. అనుకున్నట్లే మళ్లీ ఇప్పుడు జగన్‌ను కలవడంతో అలీకి రాజ్యసభ సీటు ఖరారైందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే త్వరలో ఏపీలో 4 రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఒక స్థానం మైనార్టీ అభ్యర్థికి కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే సీఎం అలీవైపు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. కాగా గత అసెంబ్లీ ఎన్నికల (మిగతా 2లో..)

# రైతులకు బీజేపీ భారీ వరాలు..

**ఐదేళ్ల పాటు కరెంట్ ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ..**



ఉత్తరప్రదేశ్ : ఉత్తరప్రదేశ్ ఎన్నికల వేళ బీజేపీ ఆ రాష్ట్ర రైతన్నలకు భారీ తాయిలాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రైతులు ఐదేళ్ల పాటు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. తాజాగా దిబియాపూర్‌లోని ఓ పబ్లిక్ ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా.. యూపీ ప్రజలు, రైతులపై వరాల జల్లు కురిపించారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మరోసారి విజయం సాధిస్తే.. రైతులకు వచ్చే ఐదేళ్లు కరెంట్ ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ అని చెప్పిన ఆయన.. నెక్స్ట్ ఐదేళ్లలలో రైతన్నలు ఎలాంటి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అలాగే మార్చి 10వ తేదీన యూపీ ఎన్నికల కౌంటింగ్ జరుగుతుందని.. ఆ రోజున బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే.. మార్చి 18న హోలీ పండుగ కానుక ఫ్రీ గ్యాస్ సిలిండర్లు ఇళ్లకు చేరుతాయన్నారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ కచ్చితంగా విజయం సాధిస్తుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటి, రెండో దశ పోలింగ్ తర్వాత రాష్ట్రం నుంచి సమాజ్‌వాదీ పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని సంచలన కామెంట్స్ చేశారు. "పోలింగ్ రెండు దశలు పూర్తయిన తర్వాత రాష్ట్రంలో సమాజ్‌వాదీ పార్టీ తుడిచిపెట్టుకుపోయింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ 300 కంటే ఎక్కువ సీట్లతో బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పునాది వేసింది" అని ఆయన అన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్ రెండోదశ ఎన్నికల పోలింగ్ సోమవారం ముగియగా.. మార్చి 10న ఓట్ల లెక్కింపు జరగనుంది.

## భారత్‌పై అమెరికా ప్రశంసల వర్షం



వాషింగ్టన్ : క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డయలాగ్ (క్వాడ్) చోదక శక్తి, ప్రాంతీయాభివృద్ధికి ఇంజిన్ భారత దేశమని అమెరికా పేర్కొంది. భారత దేశం తమకు భావసారూప్యతగల భాగస్వామి అని, హిందూ మహాసముద్రం, దక్షిణాసియాలో నాయకత్వ పాత్రలో ఉందని, ఆగ్నేయాసియాలో చురుగ్గా ఉంటూ, ఆ దేశాలతో అనుబంధాన్ని కలిగియుందని పేర్కొంది. వైట్ హౌస్ ప్రిన్సిపల్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కరినే జీన్-పియర్రే విలేకర్ల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా కలిసి క్వాడ్‌గా ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ నాలుగు దేశాల విదేశాంగ మంత్రులు ఇటీవల ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సమావేశమయ్యారు. ఇండో-పసిఫిక్‌లో చైనా ప్రాబల్యం పెరుగుతుండటంతోపాటు అనేక అంశాలపై చర్చలు జరిపారు. ఉక్రెయిన్‌పై రష్యా, పాశ్చాత్య దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు కూడా చర్చకు వచ్చాయి. నిర్బంధాల నుంచి ఇండో-పసిఫిక్‌కు విముక్తి కల్పించడం కోసం సహకారాన్ని విస్తరించుకోవాలని విదేశాంగ మంత్రులు నిర్ణయించారు. ఇతర దేశాలను బెదిరించడానికి లేదా దాడి చేయడానికి ఆఫ్ఘనిస్థాన్ గడ్డను ఉపయోగించుకోరాదని గట్టిగా చెప్పారు.

## తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరు : ప్రియాంక గాంధీ




చండీగఢ్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌లపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా విరుచుకుపడ్డారు. వీరిద్దరూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) నుంచి వచ్చినవారేనన్నారు. పంజాబ్ శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళవారం రూప్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. బీజేపీ, ఆప్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారని, వారిద్దరూ ఒకే విధమైన ఆట ఆడుతున్నారని చెప్పారు. వాళ్ళిద్దరూ ఒకేలా ఉంటారన్నారు. నరేంద్ర మోదీని, అరవింద్ కేజ్రీవాల్‌ని చూడండన్నారు. వాళ్ళిద్దరూ ఎక్కడి నుంచి తమ జీవితాలను ప్రారంభించారని ప్రశ్నించారు. వాళ్ళిద్దరూ ఆరెస్సెస్ నుంచి వచ్చినవారేనని చెప్పారు. పంజాబ్ పంజాబీలదేనని ఈ రెండు పార్టీలకు చెప్పాలన్నారు. తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం జలంధర్‌లో జరిగిన బీజేపీ ప్రచార సభలో తలపాగా (మిగతా 2లో..)

# వైసీపీ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోంది..

## బీజేపీ ఎంపీ జీవీఎల్ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: త్రిసభ్య కమిటీలో వివాదాస్పద అంశాల కంటే తెలంగాణాకు సంబంధించిన అంశాలు ఉండటమే మేలన్న ఉద్దేశ్యంతో ప్రత్యేక హోదా అంశాన్ని హోంశాఖ తొలగించిందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు చెప్పారు. అంతేకాదు ఈ సందర్భంగా జీవీఎల్ నరసింహారావు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలు అంశాలను తెలుగు ప్రజలతో పంచుకున్నారు. తాను కూడా త్రిసభ్య కమిటీలో వివాదాస్పద అంశాలను తొలగించాలని సూచించినట్లు తెలిపారు.. అయితే ఇలా తొలగించిన ఆంశాలను ప్రత్యేకంగా, విడిగా చర్చించాలని కోరానని తెలిపారు. ఇప్పుడు తాను కోరిన విధంగానే వైసిపి కూడా ఇదే పద్దతిలో కోరాలని సూచించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ బిజెపిని టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు. ఆయనకు బిజెపి అంటే భయం పట్టుకుంది..రానున్న ఎన్నికల్లో బిజెపి ఓడిస్తుందన్న భయంతో కేంద్రాన్ని, ప్రధాని మోడీని కేసిఆర్ టార్గెట్ చేశారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఏపీలో బీజేపీ ప్రత్యామ్నాయం అవుతుందని, తెలంగాణా తరహా పరిణామాలు ఇక్కడ కూడా పునరావృతమవుతున్నాయన్న భయంతో వైసిపి చవకబారు ప్రయత్నాలు చేస్తుందని తీవ్ర విమర్శలు చేశారు జీవీఎల్. ఏపీ లో వైసీపీ నుంచి 22 మంది ఎంపిలు గెలిచారు.. 151 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. వీరు ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో ప్రజలను ఉద్దేశించి.. (మిగతా 2లో..)



# బట్టా మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం



చీరాల : అన్నదానం, వస్త్రదానం, ఆపన్నులకు ఆర్థికచేయూత వంటి, వలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, బట్టా మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. మండలంలోని దేవాంగపురి శివాలయంలో ట్రస్ట్ ప్రదమ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, విశిష్ట అతిథిగా కారంచేడు వశిష' హరేరామ మహాయజ్ఞం ఆశ్రమ ఉత్తరాధికారి విశ్వంభరానంద గిరిస్వామి, గౌరవఅతిథిగా ప్రముఖ వైద్యులు హైమా హాస్పిటల్ అధినేత గుంటువల్లి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందరరేగా జరిగిన సభలో బీరక సురేంద్ర మాట్లాడుతూ, రిటైర్డ్ అయిన తర్వాత కూడా, సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ట్రస్ట్ స్థాపించటం అభినందనీయమని, ట్రస్ట్‌చైర్మన్ బట్టా మోహనరావు,అనునిత్యం ఆయనకు చేయూత ను అందిస్తున్న పుష్పవల్లి, వారి కుమారులు రుద్రవర్మ, రవివర్మ, వారి కుటుంబసభ్యుల సామాజిక సేవాదృక్పధాన్ని ప్రశంసించారు. విశ్వంభరా నందగిరి స్వామి మాట్లాడుతూ, అన్నదానం,నీటి దానంతో మనిషి సంతృప్తి చెందుతాడన్నారు. అటువంటి దానాలు చేస్తున్న ట్రస్ట్ సేవలు అభినందనీయం అన్నారు డాక్టర్ హైమా సుబ్బారావు మాట్లాడుతూ, ప్రతి నెల మొదటి మంగళవారం పేద వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామని తెలియజేశారు.ట్రస్ట్ చైర్మన్ బట్టా. మోహనరావు మాట్లాడుతూ, 2021 ఫిబ్రవరి16న ట్రస్ట్‌ను ప్రారంభించామని, ఆది,మంగళ,శని వారాలు క్రమం తప్పకుండా, అన్నదానం కొనసాగిస్తున్నామని, నేటి వరకు ఆరువేల మందికి అన్నదానం చేయడం సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందరరేగా ఎంసీఏ చదువుతున్న పేద విద్యార్థినికి పదివేల రూపాయల ఆర్థిక చేయూత విద్యార్థిని తండ్రి గుత్తి సుబ్బారావుకు అందజేశారు. కరోనా మహమ్మారి ప్రబలినసమయంలో, ప్రాణాలకు తెగించి, పారిశుద్ధ్య సేవలు అందించిన పారి శుద్ధ్య కార్మికులు మోషే మాధవి దంపతులను సత్కరించారు. వార్షికోత్సవ వేడుకల అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి, సంగీత కళాకారిణి చల్లా రాజేశ్వరి, గుత్తి వరంజ్యోతి, సత్రం రోహిణికుమార్, వాలేశ్వర రావు, వేటపాలెం పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, తదితర ఆయా రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రం కోసం ప్రాణాలైనా అర్పిస్తాం: మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేసన్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, పలువురు తెదేపా నేతలు రిలే దీక్షలో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు దీక్షలో పాల్గొన్న సభ్యులకు సంఘీభావం తెలిపారు. నరసాపురంను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ మాప్రాంత ప్రజల కడుపులు కొట్టదంటూ నరసాపురం అభివృద్ధికి అడ్డు పడొద్దటూ వినూత్నరీతిలో ప్లేటులు మోగిస్తూ నిరసన తెలిపారు. వనిత క్లబ్ ఆధ్వర్యంలో డా. శిరిగినీడి రాజ్యలక్ష్మి నేతృత్వంలో మహిళలు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బండారు మాధవనాయుడు మాట్లాడుతూ నరసాపురం జిల్లాకేంద్ర సాధనకోసం పోలీసుల బెదిరింపులకు, ఎటువంటి రాజకీయ వత్తిళ్లకు తలొగ్గేదిలేదని స్పష్టం చేశారు. గత16 రోజులుగా జిల్లాకేంద్రం కోసం దీక్ష చేస్తుంటే వందలమంది పోలీసులను పహారా పెట్టించటం ఎందుకని అన్నారు. ఎంతమంది పోలీసులను దింపినా తమప్రాంతం కోసం భయపడే ప్రసక్తేలేదని మాధవనాయుడు అన్నారు. మా ప్రాంతానికి అన్యాయం జరుగుతుంటే పోరాడే హక్కు మాకులేదా అని ఆయన ప్రశ్నించారు. మాప్రాంతం కోసం పోరాడితే కేసులు పెడతారా ఇదేనా మీ పరిపాలన అని ఆయన ప్రశ్నించారు. నరసాపురం జిల్లాకేంద్రం కోసం ప్రాణాలు అర్పించడానికి తాము సిద్దమని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజకీయలబ్ధి కోసం జిల్లాకేంద్రాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. మీ నాయకుడు స్థానికుడు కాదు కాబట్టి నరసాపురంకు అన్యాయం జరుగుతున్నా పట్టదని అన్నారు. స్థానిక వైసిపి నాయకులు కన్నతల్లి లాంటి పుట్టినగడ్డ కోసం మీ అధినాయకుడిని ఎదిరించే సత్తా లేదా అని ప్రశ్నించారు. ఆసత్తా వుంటే నరసాపురంలో పుట్టిన వైసిపి నేతలందరూ కలిసి రావాలని నరసాపురం జిల్లాకేంద్రం కోసం పోరాటం చేద్దామని మాధవనాయుడు పిలుపునిచ్చారు. ఈ దీక్షలకు మద్దతుగా అఖిలపక్ష జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, ఆరేటి మృత్యుంజయరావు, కోటిపల్లి సురేష్, పాలూరి బాబ్జి, పోలిశెట్టి సూరిబాబు, చెన్నంశెట్టి నాగు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి సాంబ, కంచర్ల నాగేశ్వరరావు, డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, తెదేపా నేతలు పులపర్తి దత్తు, గన్నవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు.

## జిల్లాకేంద్రంపై కళ్ళకు గంతలతో వనితల నిరసన



నరసాపురం, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా మేము సైతం అంటూ మహిళలు ముందుకు వస్తున్నారు. వనితా క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు గత కొద్ది రోజులుగా జిల్లా కేంద్రం కోరుతూ వినూత్న తరహాలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం వనితా క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వనితా క్లబ్ మహిళలు స్థానిక శివాలయం సెంటర్లో కళ్లకు గంతలు కట్టుకుని, చెవిలో పువ్వులతో వినూత్న తరహాలో తమ నిరసన వ్యక్తం చేశారు. నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి, భీమవరం వద్దు నరసాపురం ముద్దు, సేవ్ నరసాపురం అని నినాదాలు చేస్తూ తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గ ప్రజల తరపున తాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోరాటం చేస్తున్నామని దశాబ్దాల కాలంగా నరసాపురం పార్లమెంటు, డివిజన్ కేంద్రంగా కొనసాగుతోందని జిల్లా కేంద్రంగా చేయడానికి ఈప్రాంతంలో అనువైన భూములు, రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నా వేరే ప్రాంతాన్ని జిల్లాకేంద్రంగా ప్రకటించడం ఈప్రాంత ప్రజల మనోభావాలను అవమానించడమేనని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు పునరాలోచన చేసి తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. వనితా క్లబ్ సభ్యులు చెన్నా లక్ష్మి, రంగినీడి భరణి, పిప్పళ్ల సుప్రజ, బండి స్వర్ణ, మంచెం దుర్గ భవాని, కంబాల వెంకటలక్ష్మి తదితరులు ఈనిరసనలో పాల్గొనగా వీరికి మద్దతుగా అఖిలపక్ష జేఏసీ నేతలు పొత్తూరి రామరాజు, బండారు మాధవనాయుడు, కోటిపల్లి సురేష్ పోలిశెట్టి సూరిబాబు, పాలూరి బాబ్జి, అంజన సత్తిబాబు, గన్నవరపు శ్రీనివాస్, చెన్నంశెట్టి నాగు, చెన్నా రమేష్, తాడివాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ గా మట్టా వీరబాబు గౌడ్



కొత్తపేట, ప్రజాపాలన ప్రతినిధి :పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా మట్టా వీరబాబు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివభాగ్యరావు బహుజన మట్టా వీరబాబు గౌడ్‌ను స్టేట్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరబాబు నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన విద్యవిధానాలలో కెరీర్ గైడెన్స్ మరో మైలురాయి



చీరాల : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన విద్య విధానాలలో కెరీర్ గైడెన్స్ మరో మైలురాయి అని, చీరాల మునిసిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. పేరాల ఆంధ్రరత్న మున్సిపాలిటీ హైస్కూల్‌లో, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ వారోత్సవాల కార్యక్రమా నికి, ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వవిద్యార్థి, మరియు చీరాల మునిసిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. జంజనం శ్రీని వాసరావు మాట్లాడుతూ,ముఖ్యమం త్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన విద్య విధానాలలో మరో మైలురాయి అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థితికి చేరడానికి పట్టుదలతో కృషి చేయాలి అన్నారు. సమాజంలోని పేదలకి సేవ చేయండి, ఆ సమాజమే మనల్ని కాపాడుతుంది, రాజకీ యాల్లోకి యువతరం రావాలని కోరు కుంటున్నానన్నారు. ఇతరులకి సేవ చేయాలనే తపన ఉన్నవారు రాజకీయాల్లో రాణిస్తారని అన్నారు. పిల్లల ఎదుగుదల బాగుండాలంటే వారికి నచ్చిన చదువుని అందించాలని తల్లిదండ్రులని కోరారు. పిల్లలు కెరీర్‌లో స్థిరపడే వరకూ, ఉపాధ్యా యులు తోడ్పాటు అందించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్‌రాజు మాట్లాడుతూ,ఈ వారోత్సవాలలో పాఠశాలలో చదువుకుని, వివిధ రంగాల్లో వున్న ప్రముఖులతో, విద్యార్థులకు పరిచయం మరియు వారి నుంచి సూచనలు, సలహాలు విద్యార్థులకు అందజేస్తారని తెలిపారు. కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ పవని భానుచంద్రమూర్తి మాట్లాడుతూ, ఏపి కెరీర్ పోర్టల్ ఆవశ్యకత పై విద్యార్థులకు అవగాహన మరియు ఏపి కెరీర్ పోర్టల్ని ఎలా లాగిన్ అవ్వాలి, లాగిన్ అయ్యాక ప్రొఫైల్ ఎలా అప్డేట్ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో మల్లిల రాజశేఖర్ ,గోలి గిరి, స్కూల్ పిసి కొఆప్షన్ సభ్యులు మూనీర్ ఖాన్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ తాడివలస దేవరాజు, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ పవని భానుచంద్రమూర్తి, కౌతరపు రాజేం ద్రప్రసాద్, రమణరావు, వెలుగొండారెడ్డి, చంద్ర, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న రచ్చబండకు వినతుల వెల్లువ - పరిష్కరించిన ఎంపీ మార్గాని భరత్..



రాజమండ్రి: ప్రజా పాలన ప్రతినిధి:ప్రజాసమస్యల పరిష్కార వేదిక రాజన్న రచ్చబండ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలతో రాజమండ్రి ఎంపీ కార్యాలయానికి విచ్చేసారు. సమస్యలు విని అవి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్న రాజమండ్రి ఎంపీ, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్. మలబార్ గోల్డ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ గారిని ఆహ్వానించారు. వారి వచ్చే సంవత్సరంలో ఎంపీ గారి నుండి 250 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇవ్వాలని కోరారు దానికి మలబార్ గోల్డ్ వారు తమ అంగీకారం తెలిపారు. శాటిలైట్ సిటీ టైలర్ అసోసియేషన్ వారు వచ్చి మర్యాదకపూర్వకముగా కలసి ఈ నెల 28 వ జరిగే టైలర్స్ డే కి ముఖ్యఅతిథిగా రావాలని కోరారు. మలేషియా లో తప్పిపోయిన కుమారుని గురించి వచ్చిన తల్లిదండ్రులకు వాళ్ళ కుమారునితో తను మాట్లాడాను అని త్వరలో అక్కడి ఎంబస్సి తో మాట్లాడి స్వదేశానికి రప్పించే విధముగా చర్యలు తీసుకుంటాను అని ఎంపీ భరత్ తెలిపారు. ద్వారకాతిరుమల మండలం గ్రామ ప్రజా ప్రతినిధులు వచ్చి 150 సంవత్సరాల నుండి ద్వారకాతిరుమల ఏలూరు డివిజన్ లో వున్నదని ఇప్పుడు ప్రత్యేకజిల్లా ఏర్పాటులో రాజమండ్రి డివిజన్ లోకి వచ్చింది అని సుమారు 80 కిలోమీటర్ల దూరం లో వుంది అని కనుక ద్వారకా తిరుమలను ఏలూరు జిల్లాలోకి చేర్పించే విధముగా చేయాలని కోరారు. ఏపీజెన్కో లో ఉద్యోగం ఇప్పిస్తానని రాజవోలు గ్రామం వాస్తవ్యున్ని మోసం చేసి 3 లక్షల రూపాయలు మోసం చేసారని వాపోయారు. వెంటనే ఎంపీ భరత్ దవళేశ్వరం సి.ఐ కి ఫోన్ చేసి వెంటనే మోసం చేసిన వ్యక్తి పైన కేసు నమోదు చేసి వారి సొమ్ము ను తిరిగి ఇప్పించవలసింది గా కోరారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి కోరేవారు, కుటుంబ తగాదాలు, ఫీజు కన్సెషన్స్, ఇలా ఎన్నో సమస్యలతో వచ్చిన వారికి వెనువెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించిన ఎంపీ భరత్. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ వైస్ చైరన్, డైరెక్టర్లు పిల్లి నిర్మల, కానుబోయిన సాగర్, హితకారిని ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లు గుడాల ఆదిలక్ష్మి, ఉల్లూరి రాజు, మాజీ కార్పొరేటర్ మింది నాగేంద్ర, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి గుర్రం గౌతమ్, టికే విశ్వేశ్వరరెడ్డి, కడలి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ రేలంగి సత్యనారాయణ, గుడాల ప్రసాద్, హసీనా బేగం, సుధారెడ్డి, వట్టికూటి కృష్ణవేణి, బిల్డర్ చిన్నా, చావ్వకుల సుబ్రహ్మణ్యం, నందం స్వామి, లక్కొజు ఓంకార్, సప్పా ఆదినారాయణ, నెల్లి సర్వేశ్వరరావు, పీత రామకృష్ణ, మేకా రమేష్, బుడ్డిగ శ్రీనివాస్, మారిశెట్టి వెంకన్న, తీగిరెడ్డి శ్రీను, తరుణ్, వీరపండు, మార్గాని బుజ్జి, ముప్పన ప్రభాకర్, అను యాదవ్, రాయుడు గణేష్ నాయకులు, పాల్గొంటారు.

## వైసీపీ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోంది..

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ కి ఒక్క ఎంపి, ఎమ్మెల్యే సీటు ఇవ్వకుండా మమ్మల్ని పోరాటం చేయమంటే ఎలా అంటూ ప్రశ్నించారు. నిజానికి ఏపీకి ఆరేళ్ళలో మూడు రెట్ల నిధులను కేంద్రం ఇచ్చింది. 24 వేల కోట్ల నుంచి 77 వేల కోట్ల వరకు కేంద్రం నిధులు ఇస్తోంది.. గత ఏడాది ఏపీ నుంచి కేంద్రానికి 55 వేల కోట్ల రూపాయలు పన్నులు వెళితే.. కేంద్రం నుంచి 77 వేల కోట్లు వచ్చాయని లెక్కలు చెప్పారు. అయితే ఏపీ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వమని.. అందుకనే కేంద్రం ఇచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకోలేక, అభివృద్ధిపై దృష్టి పెట్టక.. ఆ నిధులను దారి మళ్ళిస్తూ దుర్వినియోగం చేస్తోందంటూ ఏపీ సర్కార్ పై జీవీఎల్ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీకి ఏపీ ప్రజలు అధికారం ఇస్తే నిధుల్ని సక్రమంగా వినియోగిస్తామని.. ప్రజల అభివృద్ధికి పాటుపడతామని బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు చెప్పారు.

## గ్రాండ్ మాస్టర్ ఎస్ ఎం కమాల్ బాషా కృషితో విద్యార్థులకు బంగారు పతకాలు



చిలకలూరిపేట:(ప్రజా పాలన)హైదరాబాద్ లో రుద్రమ దేవి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈ నెల13.వతేదీనా నిర్వహించిన జాతీయ స్థాయి సీఎం కేసీఆర్ కప్ కరాటే కుంగ్ ఫు పోటీల్లో చిలకలూరిపేట న్యూ మాంక్స్ కుంగ్ ఫు విద్యార్థులు 16 బంగారు పతకాలు సాధించి సత్తా చాటారు. 5 రజత,5 కాంస్య పతకాలు సాధించి ముందు వరుసలో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ ఎస్ ఎం కమాల్ బాషా శిక్షణ లో తెలంగాణ రాష్ట్రం లో ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను న్యూ మాంక్స్ కుంగ్ ఫు అసోసియేషన్ గౌరవ సలహాదారు మరియు నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం,ఉపాధ్యక్షుడు నిడమానూరి సాంబశివరావు, కార్యదర్శి అవ్వారు సత్యనారాయణ, కోశాధికారి గుంజి అంకమ్మరావు, సభ్యులు చిన్న ,ముల్లా కరిముల్లా అభినందించారు. అదేవిధంగా మరెన్నో విజయాలు సాధించాలని అభిలషించారు. గ్రాండ్ మాస్టర్ కమాల్ బాషా మాట్లాడుతూ తమ విద్యార్థుల ఈ విజయం తల్లిదండ్రులు సహకారంతో సాధించామని తెలిపారు. కార్యక్రమంలో రఫీ,శ్రీకాంత్, గుంజి నాగేశ్వరరావు, కట్టలు సుభాని, చరణ్,మనోజ్,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బడుగు ప్రసాద్ కి నివాళులు అర్పించిన టిడిపి నేతలు



చిలకలూరిపేట:(ప్రజా పాలన) పట్టణంలోని 17వ వార్డులో గల, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బడుగు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి, ప్రసాద్ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రసాద్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో పఠాన్ సమద్ ఖాన్, కొండా వీరయ్య, మద్దుమాల రవి, షేక్ అజారుద్దీన్,పిల్లి కోటి,నక్క నరసింహారావు,దరియా వలి, ఇన్నయ్య,నూలు రాజేష్,రాజేష్ ఖన్నా,నాగబాబు ,ప్రశాంత్,రాజేష్, బంటుపల్లి ప్రసాద్, నూతలపాటి చిన్నా, దానియేలు, సాగర్ తదితరులు ఉన్నారు.

## తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరు : ప్రియాంక గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ధరించి పాల్గొన్న సంగతి తెలిసిందే. వేదికపై తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరని వాళ్ళిద్దరికీ చెప్పండని ప్రియాంక అన్నారు. నిజమైన సర్దార్ ఎవరో వారికి చెప్పాలన్నారు. ఈ తలపాగాలో శ్రమించే తత్వం, ధైర్యసాహసాలు ఉన్నాయని చెప్పమని పిలుపునిచ్చారు. పంజాబ్ పంజాబీలదేనని, వారే దానిని నడుపుకుంటారని చెప్పాలన్నారు.

## రాజ్యసభ సీటుపై మళ్లీ ఊపందుకున్న ఊహాగానాలు..

(మొదటి పేజీ తరువాయి)

ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు అలీ. వివిధ ప్రాంతాల్లో పర్యటించి పార్టీకి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించాక అలీకి ఏదో ఒక పదవి కేటాయిస్తారని ఊహగానాలు వినిపించాయి. అయితే అది కార్యరూపం దాల్చలేదు. ఈక్రమంలోనే రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండడంతో అలీకి సీటు కేటాయించవచ్చని ప్రచారం జరుగుతోంది.

## మరోసారి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

(మొదటి పేజీ తరువాయి)

కళకళ లాడుతున్నాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నాయి. రాయలసీమ లాంటి కరువు ప్రాంతంలోనూ వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షాలతో రైతులు పంట నష్టపోయారు. అధిక వర్షాలతో పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తున్నాం. నేలకోత, ఇసుక మేటలతో పంట నష్టపోయిన వారికీ సాయం అందిస్తున్నాం. శాస్త్రీయంగా అర్హులెవరూ మిగిలిపోకుండా ఈ క్రాప్ డేటాను ఆర్‌బీకే స్థాయిలో ప్రవేశపెట్టాం. పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం. గ్రామీణ స్థాయిల్లో ఆర్‌బీకే కేంద్రాల్లో లబ్ధిదారుల జాబితా డిస్‌ప్లే చేస్తున్నాం. నేను సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన 19.93 లక్షల మంది రైతులకు రూ.1612 కోట్ల సాయం అందించాం. 18.70 లక్షల మంది రైతులకు పగటిపూటే నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం' అని సీఎం వైఎస్ జగన్ అన్నారు.



**మచిలీపట్నంమాఘ పౌర్ణమి పురస్కరించుకొని మంగినపూడి లో నేడు జరగనున్న సముద్ర స్నానాల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ ఖాజావలి,డిఎస్పి మాసూం భాష ,తహసీల్దార్ సునీల్ బాబుఈ సందర్భంగా ఆర్డిఓమాట్లాడుతూ భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని మాఘ పౌర్ణమి సముద్ర స్నానాలకులి లిఅనుమతిస్తున్నట్లులి లితెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.**

# హరితా కాలనీలో ఓపెన్ స్పేస్ స్వాధీనం చేసుకోవాలి..

## సర్వ సభ్య సమావేశంలో వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



రాజమండ్రి( సిటీ) ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి 16:దివాన్ చెరువు హరితా కాలనీ డెవలప్మెంట్ అండ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం మంగళవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఎలుబండి రాజు అధ్యక్షతన జరిగింది. శిరిగినీడి అప్పలస్వామి కుటుంబ సభ్యులు కాలనీకి సంబంధించిన సామాజిక స్థలాలను విక్రయించడాన్ని సమావేశానికి హాజరైన సభ్యులంతా తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో న్యాయం చేయవలిసిందిగా కాలనీ వాసులు రాజమండ్రి సబ్ కలెక్టర్, డివిజనల్ పంచాయతీ అధికారిని కోరగా వారి సూచనలు మేరకు స్థానిక పంచాయితీ కార్యదర్శి సదరు సామాజిక స్థలాలను 15 రోజులలో దివాన్ చెరువు గ్రామ పంచాయితీకి అప్పగించాల్సిందిగా శిరిగినీడి అప్పలస్వామి కుటుంబ సభ్యులకు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు కాలనీ లే అవుట్ లోని సామాజిక స్థలాలను దివాన్ గ్రామ పంచాయితీకి అప్పగించుట జరగలేదన్నారు. రాజమండ్రి డివిజనల్/స్థానిక దివాన్ చెరువు పంచాయితీ అధికారులు చొరవ తీసుకొని లే అవుట్లోని సామాజిక స్థలాలను స్వాధీనం చేసుకోవాల్సిందిగా అసోసియేషన్ కోరింది. అలాగే సర్వే నెం 630/2పి,631(పి), 618 లలో గల సామాజిక స్థలాలను శిరిగినీడి అప్పలస్వామి కుటుంబ సభ్యులు లేదా పవర్ పట్టా పొందిన వారు గానీ విక్రయించడానికి ప్రయత్నించినచో సదరు రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలుపుదల చేయవలిసిందిగా నింబంధిత రిజిస్ట్రార్లను కూడా కోరినట్టు తెలిపారు. ప్రెసిడెంట్ ఎలుబండి రాజు, వైస్ ప్రెసిడెంట్ బోటోలు భీమశంకరం, కార్యదర్శి ఎస్.ఎన్. రాజ్ కుమార్, జాయింట్ కార్యదర్శి అడబాల బ్రహ్మానందం, కార్యవర్గ సభ్యులైన గునిపి ప్రకాశరావు, కద్ది రాఘవేంద్రరావు, ఆరాధ్యుల శ్రీనివాస్, వరసల సురేంద్రబాబు, నక్క విజయసాగర్, ఎర్రమిల్లి లక్ష్మీ నారాయణ, కాలనీ వాసులు గుల్లిపల్లి వెంకటేశ్వరరావు, ఉదయకిరణ్, ఉల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కాలనీలోని సామాజిక స్థలాలను పరిరక్షించ వలిసిందిగా కోరిన వెంటనే స్పందించి కాలనీ వాసులకు తగు న్యాయ సహకారాన్ని అందించిన రాజమండ్రి సబ్ కలెక్టర్ వారికి, రాజమండ్రి డివిజనల్ పంచాయతీ అధికారి వారికీ, దివాన్ చెరువు పంచాయితీ కార్యదర్శి వారికి సమావేశం కృతజ్ఞతలు తెలియపరుస్తూ తీర్మానించారు. హరిత కాలనీ వాసులు ఉమ్మడి ప్రయోజనాల కోసం వదలబడిన ఓపెన్ స్పేస్లను పరిరక్షించుకోడానికి ఏ స్థాయి పోరాటానికైనా అసోసియేషన్ సిద్ధంగా ఉంటుందని స్పష్టపరుస్తూ తీర్మానించింది. కాలనీ లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త కుండీల ఏర్పాటుల గురించి దివాన్ చెరువు పంచాయితీ కార్యదర్శి వారికి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి వారికి అసోసియేషన్ వినతి పత్రాలు సమర్పించాలని తీర్మానించింది.

## అనిల్ పై టిడిపి నాయకుల ఫిర్యాదు



భీమవరం, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను చంపుతానని ప్రకటించిన వైసిపి నాయకుడు భూరగడ్డ అనిల్ కుమార్ పై నరసాపురం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబా భీమవరం టిడిపి నాయకులతో కలిసి భీమవరం1టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చంద్రబాబు, లోకేష్ లను హత్య చేస్తానని తెలిపిన వైసీపీ నాయకుడు భూరగడ్డ అనిల్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. టౌన్ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి చెందిన అగ్ర నాయకుల ఇద్దరిని అంతమొంధిస్తానన్న అనిల్ పై హత్యా నేరంగా పరిగణిస్తూ శిక్షించాలని ఫిర్యాదులో తెలియజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో దళిత నాయకులు కందికట్ల జోషి, ఎద్దు ఏసుపాదం, మైలాబత్తుల ఐజాక్ బాబు, యాళ్ళ వెంకటేశ్వరరావు, కొడమంచిలి ప్రభాకర్, గండి నందిరాజు, చాబత్తుల శ్రీనివాస్, మరపట్ల శ్యాంబాబు, నేలపాటి రవికిరణ్, పవరి రమేష్, నీలాతి రమేష్ గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, కోళ్ల నాగబాబు, కొంద్రు శ్రీను, భూపతిరాజు బుజ్జిరాజు, మల్లువలస రాము, పాలా శ్రీరామదాసు, వీరవల్లి ఉమామహేశ్వరరావు, సతివాడ హరిబాబు, పడమట సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగ ముక్తీశ్వరుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట



రాజమండ్రి( సిటీ) ప్రజా పాలన ప్రతినిధి,ఫిబ్రవరి 16: స్థానిక గోదావరి గట్టున వేంచేసి యున్న శ్రీ మహాకాళీ-మహా కాళేశ్వర ఆలయ ప్రాంగణంలో నాగ ముక్తీశ్వరుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం దవులూరి రామకృష్ణ, లక్ష్మి దంపతులచే జరిపించారు. రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా తీసుకుని వచ్చిన 9 అడుగుల ఏకశిల పాలరాతి శివుని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేసారు. ఈ కార్యక్రమానికి కాశీ క్షేత్ర ప్రధాన అర్చకులు మహారాజ్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఆదిరెడ్డి వాసు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఆలయ వ్యవస్థాపకులు పట్టపగలు వెంకట్రావు, తోట సుబ్బారావు, పంతం కొండలరావు, చల్లా శంకరరావు, నగర ప్రముఖులు, అశేష భక్తజనం విచ్చేసారు. కుటుంబ సభ్యులు దవులూరి శివ శ్రీనివాస్, జ్యోత్స్న యశస్విని, అంగటి రమేష్, పార్వతి దంపతులు ప్రత్యేక పూజలు చేసారు.


## గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతి



చిలకలూరిపేట (ప్రజా పాలన)మండలంలోని కావూరు గ్రామంలో గల సుగాలి కాలనీలో ఉన్న మేరమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం సంత్ సేవాలాల్ 283వ జయంతి కార్యక్రమం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ సుగాలి లకు అత్యంత ఆరాధ్యదైవమైన సేవాలాల్ జయంతి కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషకరమని నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తి తండాలో జన్మించిన సేవలాల్ ఎస్టీలకు విద్యని నేర్పించు టమే కాకుండా అనారోగ్య భారీనా పడినప్పుడు నాటు వైద్యం ద్వారా అనారోగ్య బారి నుంచి కాపాడుకోవచ్చని తెలిపిన మహనీయుడు సేవలాల్ అని నాయకులు కొనియాడారు. సంచార జీవులుగా ఉన్న ఎస్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వ్యవసాయం, సాంప్రదాయాలపై అవగాహన కల్పించిన వ్యక్తి సేవాలాల్ అని నాయకులు పేర్కొన్నారు. ప్రధానంగా నదీ పరివాహక ప్రాంతంలో జీవనం కొనసాగించడం వలన వ్యవసాయంతో పాటు ఇతర వనరులను సమకూర్చుకోవచ్చని తెలిపిన వ్యక్తి సేవలాల్ అని నాయకులు అన్నారు.ఎస్టీల పైన బ్రిటిష్ ప్రభుత్వం క్రిమినల్ ట్రైబ్స్ అని ముద్ర వేసి నప్పుడు వారి కోసం వీరోచితంగా పోరాడిన మహనీయులని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర లాంటి పలు ప్రాంతాల్లో సేవలాల్ జీవనం కొనసా కొనసాగించి ఎస్టీల కోసం నిరంతరం పరితపించారని ఆయన జయంతి ఆయా రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు అంటే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు మరువలేనిదని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీనునాయక్, ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, నియోజకవర్గ కోశాధికారి బాణావతు రాంబాబు నాయక్, జాతీయ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాదాసు పృథ్వీ సాయి, కోస్తా ఆంధ్ర నంద యువసేన అధ్యక్షులు కొంద్రముట్ల నాగేశ్వరరావు, ఎస్టి నాయకులు మేఘవతు శ్రీనివాస నాయక్, కేతావతు బగ్నానాయక్,కాండ్లవతు సోమ నాయక్, వీరాంజనేయులు,నేనావతు బాలాజీ నాయక్, రమావతు బాలు నాయక్,నేనావతు చిన్న బాలాజీ,రమావతు లక్ష్మనాయక్,మేఘవతు ధర్మ నాయక్, కేతావతు సురేష్ నాయక్ తో పాటు పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లోకకళ్యాణార్ధం...108 మంది దంపతులతో శ్రీ భద్రాది సీతారామ కళ్యాణం

### దర్శించుకున్న ఎమ్మెల్యే జక్కంపూడి, శ్రిఘాకొళ్ళపు



రాజమండ్రి( సిటీ) ప్రజా పాలన ప్రతినిధి, ఫిబ్రవరి 16: రాజమండ్రి స్థానిక 13వ డివిజన్లోని అంబేద్కర్ నగర్లో శెట్టిబలిజ రామాలయం వద్ద సోమవారం సాయంత్రం లోకకళ్యాణార్ధం 108 మంది దంపతులతో శ్రీ భద్రాది సీతారామ కళ్యాణాన్ని వైభవపేతంగా నిర్వహించారు. రామాలయ కమిటీ గౌరవాధ్యక్షులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, అధ్యక్షులు నగరబోయిన రామకృష్ణ, కార్యదర్శి నగరబోయిన వెంకటరమణ, పోలవరపు బాబూరావు, పోలవరపు వెంకటరావు, పిల్లి లక్ష్మీనారాయణ, వనుం ప్రసాద్, పోలవరపు సత్తిబాబు, కుప్పా శ్రీను, చుట్టా శ్రీనుల సారధ్యంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణమహోత్సవంలో కృష్ణా జిల్లా పెదపులపాకకు చెందిన శ్రీ విద్యాపీఠాధిపతి శ్రీ వాసుదేవానంద గిరి స్వామీజీ విశిష్ట అతిథిగా పాల్గొని వారి శిష్యబృందం వారిచే స్వామి వారి కళ్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎపీఐఐసీ మాజీ ఛైర్మన్ శ్రిఘాకోళ్ళపు శివరామసుబ్రహ్మణ్యంలు వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలం నుంచి మానవాళి గట్టెక్కాలంటే ఆ దైవానుగ్రహం ఉండాలని అన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చక్కటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల వారు అభినందనలు తెలిపారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో.. సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొంతా శ్రీహరి, కుక్క తాతబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం కావాలి



రాజుపాలెం:ప్రజాపాలన :మార్చి నెలలో జరగనున్న దేవరంపాడు శ్రీ నేతి వెంకన్న స్వామి తిరునాళ్ల ప్రారంభ సమయానికి అన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తి కావాలని అధికారులను శాసనసభ్యులు లిఅంబటి రాంబాబులి ఆదేశించారు.మంగళవారం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఎన్ ఎస్ పీ కాల్వపై రూ 20 లక్షలతో నిరలెర్మించిన స్నాన ఘాట్లను పరిశీలించారు. ప్రాంగణంలో రూ 50 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ తో నిర్మిచనున్న భోజనశాల, పెన్సింగ్ పనులకు స్థలాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారి నుండి ఆలయం వరకు దాతల సహకారంతో నిర్మిస్తున్న మెటల్ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.రానున్న తిరణాల వేడుకలను పురస్కరించుకొని భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను మెరుగు పరచాలని,అధికారులను, నాయకులను ఆదేశించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి తహశీల్దార్ నగేష్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, మండల నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కమిటీ సభ్యులు శంకర్రావు,ఈ ఓ శ్రీనివాస రెడ్డి, పి ఆర్ ఏ ఈ వీరాస్వామి ,స్థానిక నాయకులు తదితరులు ఉ న్నారు.

## విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు

### వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు టీకే విశ్వేశ్వరరెడ్డి



రాజమండ్రి (సిటీ) ప్రజాపాలన ప్రతినిధి , ఫిబ్రవరి 16:కులాల్ని, మతాల్ని అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ది పొందడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోందని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు జీవిఎల్ నరసింహారావు కాపు రిజర్వేషన్లపై వ్యాఖ్యలు చేసి కొత్త సంస్కృతిక తెరతీసారని ధ్వజమెత్తారు. ది రాజమండ్రి ప్రెస్లబ్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు కులాలను మర్చిపోయి అందరూ ఒక్కటిగా జీవనం సాగిస్తున్న ఈ సమయంలో మళ్లీ కాపులను రెచ్చగొట్టేలా జివిఎల్ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కాపులకు చాలా పౌరుషం ఎక్కువని ఎవరైనా ఏదైనా అంటే వెంటనే రెచ్చిపోతారని, ఇటీవలనే వారిపై ఉన్న కేసులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రద్దు చేసారన్నారు. ఇప్పుడు మళ్లీ కులాలను రెచ్చగొట్టేలా ఆయన వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఆయనకు చిత్తశుద్ధి ఉంటే ప్రధాని నరేంద్రీ మోదీ వద్దకు వెళ్లి ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టుకు నిధులు, విశాఖ రైల్వే జోన్ ను సాధించేందుకు డిమాండ్ చేస్తే బాగుంటుందని అభిప్రాయ పడ్డారు. మోదీ ఏదైనా చేయగల సత్తా ఉన్న ప్రధాని అని రాజ్యాంగాన్ని మార్చి తిరుపతి వేంకటేశ్వర స్వామి సాక్షిగా ఇచ్చిన హామీలన్ని నేరవేర్చేలా చేయాలని కోరారు. దేవుడిపై కూడా బీజేపీకి నమ్మకం లేదని, దేవుడ్ని అడ్డుపెట్టుకుని కూడా రాజకీయం చేయడం ఆ పార్టీకే చెల్లిందన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. పాండిచ్చేరికి ప్రత్యేక హోదా ఇస్తామని ఆ రాష్ట్ర ఎన్నికలకు ముందు ప్రకటించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కని దాని జోలికొస్తే మాత్రం ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ఆ ఫ్యాక్టరీని అంబానీ, అదానీలకు అప్పగించాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడతామని హెచ్చరించారు. మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనని, ఒక్క మాట కూడా నిజం ఉండదని విమర్శించారు. సమతా మూర్తిని ఆదర్శంగా తీసుకునైనా మంచిగా మారాలని ఆకాంక్షించారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న వెంకయ్య నాయుడు రాష్ట్రపతి అయితే ఎపికి ప్రత్యేక హోదా వస్తుందన్న ఆకాంక్షను వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపి నాయకులు డాక్టర్ రాజశేఖర్, జాలా నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలి



నరసరావుపేట .. ప్రజాపాలన :నరసరావుపేట మున్సిపాలిటీ ఏర్పడి వంద సంవత్సరాలు దాటిన చైర్మన్ పదవి ఎ స్సీ ల కు కేటాయించకపోవడం దురదృష్టకరమని గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీ రయ్య మాదిగ అన్నారు .మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుంగా సంజయ్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎంపీలకు ఎమ్మెల్యేలకు ,ఎమ్మెల్సీలకు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులకు భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ అమలు పరిచిన విధంగా నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ పదవి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ విషయమై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారని మీ రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ అధ్యక్షులు గుండాల రమేష్ మాదిగ, మండల అధ్యక్షుడు పెనమలూరు నాగేంద్రబాబు, నరసరావుపేట టౌన్ అధ్యక్షుడు నందిగం ప్రసంగి , కంచర్ల కోటేశ్వరరావు, పాత కోటి మోషే, డేవిడ్ గర్నెపూడి నరేంద్ర, కోట మస్తాన్, కిరణ్ కొండే పోగు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 16, ఫిబ్రవరి 2022

## కాలం కోరుతున్న ఉమ్మడి పౌరస్మృతి

భారతదేశంలో ఏ అంశం ఎప్పుడు రాజుకుంటుందో ఎవరికీ తెలియదు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని రాజకీయంగా తట్టుకోలేకపోతున్న ప్రతిపక్షాలు కుల, మత, వర్గ, జాతికి సంబంధించిన అన్ని రకాల సంకుచిత వివాదాలను లేవనెత్తి భారతీయ జనతాపార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కశ్మీర్‌లో మహబూబా ముఫ్తి నుంచి తెలంగాణలో కెసిఆర్ వరకు హిజాబ్‌పై కర్ణాటకలో జరుగుతున్న వివాదానికి బిజెపిని విమర్శిస్తున్నారు. ఇది వారి అసహనానికి, అవగాహనా రాహిత్యానికీ నిదర్శనం.నిజానికి విద్యార్థులకు ఏ డ్రెస్ కోడ్‌ను నిర్ణయించాలన్నది ఆయా విద్యా సంస్థల పరిధిలోని విషయం అని కేరళ హైకోర్టు 2018 డిసెంబర్‌లోనే స్పష్టం చేసింది. కళాశాలలో తాము హిజాబ్ ధరించేందుకు అనుమతించాలంటూ ఇద్దరు ముస్లిం విద్యార్థినులు తస్నీం, హఫ్జా పర్వీన్ కోర్టు కెక్కినప్పుడు హైకోర్టు న్యాయమూర్తి మహమ్మద్ ముస్తాఖ్ ఆ తీర్పునిచ్చారు. విద్యార్థినుల సొంత ప్రైవేట్ హక్కులకంటే సంస్థ విస్తృత ప్రయోజనాలు ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక సంస్థను నిర్వహించే ప్రాథమిక హక్కు కూడా ఆ సంస్థకు ఉంటుందని, కోర్టు ప్రాథమిక హక్కులకు, వ్యక్తిగత అంశాలకూ మధ్య న్యాయస్థానం సమతుల్యత పాటించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. హెడ్ స్కార్ఫ్ ధరించేందుకు అనుమతించాలో లేదో సంస్థ నిర్ణయించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఒకవేళ విద్యార్థినులు తమకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ కావాలంటే స్కూలు యాజమాన్యం వెంటనే ఇస్తుందని, లేకపోతే స్కూల్ నిర్ణయించిన డ్రెస్ కోడ్‌ను వారు అంగీకరించాల్సిందేనని కోర్టు ఉత్తర్వు స్పష్టం చేసింది. ఇంత స్పష్టంగా ఉన్న అంశంపై కర్ణాటకలో ఎందుకు విపక్షాలు రాద్ధాంతం సృష్టిస్తున్నాయో, దాన్ని దేశవ్యాప్త సమస్యగా మార్చేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నాయో అర్థం కావడం లేదు. ఈ రాద్ధాంతం వల్ల మోదీ సర్కార్ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగకరంగా వ్యవహరిస్తుందని ప్రచారం చేయడం, తద్వారా తమ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం వారి లక్ష్యంగా కనపడుతోంది. నిజానికి హిజాబ్ ధరించడం సిక్కుల్లో టర్బన్ ధరించడం లాగా మతపరమైన సంప్రదాయం కాదని కేరళ గవర్నర్ అరీఫ్ మహమ్మద్ ఖాన్‌తో సహా అనేకమంది ముస్లిం పెద్దలు చెప్పారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కాలేజీల్లో ప్రశాంత పరిస్థితులకు భంగం కలుగకుండా ఉండాలంటే అందరూ ఒకేరకమైన దుస్తులను ధరించాలని కర్ణాటక ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులో తప్పేమి ఉన్నదో ఎవరికీ అర్థం కావడం లేదు. నిజానికి స్కూల్ డ్రెస్ పెట్టడానికి ఉన్న ఔచిత్యం ధనిక, బీద, కుల, మత వివక్ష కనపడకుండా విద్యార్థులంతా ఒకే వర్గమని చాటి చెప్పేందుకే. నిజానికి కర్ణాటక ప్రభుత్వం కొత్త ఉత్తర్వేమీ చేయలేదు. 1983లో జనతా పార్టీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కర్ణాటక విద్యాచట్టం– 1983'లోని సెక్షన్ 133 (2)ను మాత్రమే ప్రస్తుత ప్రభుత్వం ప్రయోగించింది. తప్పనిసరిగా విద్యార్థులు యూనిఫారమ్ ధరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం తమ సంస్థల్లో ఏ యూనిఫారమ్‌ను ప్రవేశపెట్టాలన్నది తామే నిర్ణయించాల్సి ఉంటుందని ఈ సెక్షన్ స్పష్టం చేసింది. కళాశాలల్లో కాలేజీ యాజమాన్య కమిటీలు డ్రెస్ కోడ్‌ను నిర్ణయిస్తాయి. మరి గత ఏడాది ఉడుపి, చిక్కమగళూరు జిల్లాల్లో ఉన్నట్లుండి కొన్ని కళాశాలల్లో హిజాబ్‌లు ధరించి తరగతులకు రావాలని కొందరు విద్యార్థినులు ఎందుకు నిర్ణయించారు? హిజాబ్‌ను ధరించడాన్ని ఐదు సంస్థలు నిషేధించే పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఇది, హిందూ విద్యార్థులు కూడా కాషాయ కండువాలు ధరించి వచ్చేందుకు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఈ పరిణామాలు వ్యాపించేందుకు ఎందుకు కారణమయ్యాయి? విద్యార్థులందరూ ఒకే డ్రెస్‌తో విద్యాసంస్థలకు హాజరుకావడం సమానత్వం కాదా? అలా రావాలన్నది (మహబూబా ముఫ్తీ, కేసిఆర్ వంటి నేతలు ఆరోపిస్తున్నట్లు) దేశాన్ని విభజించే చర్య ఎలా అవుతుంది?ముస్లిం మహిళల హక్కులను, వారి పురోగతిని అడ్డుకునేందుకు కొందరు కొత్త మార్గాలను వెతుక్కుంటున్నారని, ముస్లిం మహిళలకు స్వేచ్ఛ బిజెపి ప్రభుత్వ హయాంలోనే లభిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పడం నూటికి నూరుపాళ్లు సత్యం, ముస్లిం మహిళలను త్రిపుల్ తలాఖ్ నుంచి విముక్తి చేసింది బిజెపి ప్రభుత్వమే. అందుకే ముస్లిం మహిళలు అత్యధిక సంఖ్యలో బిజెపికి ఓటు వేస్తున్నారు.కుల, మత, జాతి, వర్గాలకు అతీతంగా దేశ పౌరులు అందరూ చట్టపరంగా సమానులేనని డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్పష్టం చేసింది. ఇవాళ భారతదేశంలో 80 శాతం మంది పౌరులు ఒకే పౌరస్మృతి పాటిస్తుంటే ఒక వర్గం మాత్రం తమ స్మృతిని తాము అవలంబిస్తానంటోంది. రాజ్యాంగ అసెంబ్లీలో జరిగిన చర్చల్లో అంబేద్కర్‌తో పాటు అల్లాడి కృష్ణస్వామి, కెఎం మున్షి సార్వత్రిక పౌరస్మృతిని ప్రవేశపెట్టాలని వాదించారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం ఆర్టికల్ 44 దేశమంతా ఒకే స్మృతి ఉండాలి. 1985లో షాబానో కేసులో సుప్రీంకోర్టు భారతదేశంలో సార్వత్రిక పౌరస్మృతిని తక్షణం ప్రవేశపెట్టాలని తీర్పునిచ్చింది. కాని కాంగ్రెస్ తమ సంకుచిత ప్రయోజనాలకోసం ఈ తీర్పును పార్లమెంట్ చట్టం ద్వారా కాలరాచింది. సార్వత్రిక పౌరస్మృతి ఒక కలగానే మిగిలిపోకూడదని, దేశంలోని పౌరులందరికీ ఒకే స్మృతి ఉండాలని జస్టిస్ ప్రతిభాసింగ్ నేతృత్వంలోని ఢిల్లీ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది. రాజ్యాంగ సభ చర్చలు, సుప్రీంకోర్టు తీర్పులు, అంబేద్కర్ ఆశయాల ప్రకారం ఈ దేశంలో మహిళలు, మతపరమైన మైనారిటీలతో సహా అణగారిన వర్గాలందరికీ రక్షణ లభించాలంటే సార్వత్రిక పౌరస్మృతిని అమలులోకి తీసుకురావడం అనేది తక్షణ అవసరంగా కనిపిస్తోంది. దీనివల్ల దేశవ్యాప్తంగా అందరూ ఒకటేనన్న భావన ఏర్పడి సమానత్వానికి ఆస్కారం లభిస్తుంది. వివాహాలు, వారసత్వం, దత్తత మొదలైన విషయాల్లో సంక్లిష్టత లేకుండా అందరికీ ఒకే నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుత చట్టాల్లో ఉన్న జెండర్ పరమైన వివక్షలు అంతమవుతాయి. భారత్ నిజమైన లౌకికవాద రిపబ్లిక్‌గా వర్ధిల్లడం ఉమ్మడి పౌరస్మృతి ద్వారానే సాధ్యమవుతుంది.

# సమత్వ తత్త్వమూర్తి - సంత్ రవిదాస్ భక్తి స్ఫూర్తి

## నేడు 'సంత్ రవిదాస్' జయంతి సందర్భంగా..



ఎందరో భక్త కవులు, సామజిక, విభిన్న తత్త్వవేత్తల పుట్టిల్లుమన భారతభూమి. భక్తిని సమాజాన్ని మిలితం చేస్తూ సరికొత్త ఆధ్యాత్మికతను సంఘానికి పరిచయం చేశారు, తాను ఉత్తరదిన అంటరాని చమర్ కులం ( మాదిగ ) అయినా, చెప్పులు కుట్టే వృత్తిలో గడుపుతూనే, సత్బుద్ధి, జ్ఞానబుద్ధి ప్రభోదకుడిగా సంత్ ల సరసన నిలిచి, దేశ విదేశాల్లో నిత్యం పూజలందుకుంటున్న భక్తి విప్లవ కారుడు సంత్ శిరోమణి రవిదాస్ గురించిన ప్రత్యేకతను తెలుగు ప్రజలకు పరిచయం చేయడమే ఈ వ్యాసరచనా ఉద్దేశం. ఎందరో చరిత్ర మడుగున కూరుకుపోయిన సంస్కర్తలు, వారి త్యాగాలను జయంతి వర్ధంతుల సందర్భంగా స్మరించికోవడమే నిజమైన నివాళిగా భావిస్తున్నాను.ఒకవైపు ముస్లిం రాజుల పాలనలో దూరాక్రమణలు, మతమార్పిడు లతో మత విచ్ఛిన్నం జరుగుతున్న రోజులు, మరోవైపు భారతీయ హిందూ మతంలో కులం కారణంగా అనేక వివక్షలు, అంటరానితనం పాటిస్తున్న రోజులు, ఇంకోవైపు బ్రిటిష్ వలసవాదుల జోరబాట్లు, ఇలాంటి విపత్కర అనైక్యతల వలయంలో జన్మించారు సమతా తత్వవేత్త, భక్తి విప్లవ సంస్కర్త సంత్ రవిదాస్ ముఖ్యులు. వీరి 645 వ జయంతి వేడుకల సందర్భంగా మహాబోధి సాహిత్య వేదిక నివాళులర్పిస్తోంది.

–రవిదాస్ జననం : పుట్టిన తేదీల నిర్ణయంలో కొంత భిన్న సమాచార ముంది, క్రీ శ 1377 లో తల్లి కలశదేవి, తండ్రి సంతోఖ్ దాస్ లకు ఉత్తర ప్రదేశలోని కాశీ వద్ద' సిర్ గోవర్ధన ఆరామ్" అనే గ్రామంలో మాఘ పూర్ణిమ రోజున జన్మించారని, ఇక మరో సమాచారం మేరకు క్రీ శ 1450లో తల్లి కర్మాదేవి, రఘు దంపతులకు వారణాసి (బనారస్ )లో జన్మించారని తెలుస్తోంది. ఏది ఏమైనా మొదటి తేదీలలో ఇప్పుడు వీరి జయంతి నిర్వహించడం జరుగుతోంది.

కులం : రవిదాస్ జన్మించింది భారతీయ సమాజంలో అంటరాని కులమైన 'చమార్ ' (మాదిగ ). వీరి వృత్తి చచ్చిన జంతువుల కలేబరాలను సేకరించి, శుభ్రపరచి, వాటిద్వారా చెప్పులు కుట్టేవారు.

బాల్యం : ఆనాడు రవిదాస్ బాల్యంలో పాఠశాల ప్రవేశం, దేవాలయాలకూ నిషేధం. అందుకే ఏమీ చదువుకోలేక పోయారు. కానీ రవిదాస్ ఉత్తమ ప్రవర్తన, భక్తి, క్రమశిక్షణ లతో ఉండేవారు. ఈ కారణంగా రవిదాస్ దేవాలయాల బైటే నిలబడి, అక్కడ పాడే భక్తి గీతాలు, భజనలు శ్రద్ధగా వింటూ, వాటిని కంఠస్తం చేస్కుంటూ, పాడుకొంటూ గడపడం బాగా అలవాటైంది. ఎప్పుడు చూసినా ఇంటివద్ద సంత్ లు, సాదువులతో సాంగత్యం, రోజుల తరబడి వారితో భక్తి, మత విషయాలపై చర్చలు, తెలియనివెన్నో తెలుసుకుంటూ ఉండేవారు. తండ్రికి కుమారుడి ప్రవర్తన నచ్చేదికాదు ఎందుకంటే వయసు వస్తోంది కులవృత్తి నేర్చుకోలేదు, ఇంటిపట్ల బాధ్యత లేదు. ఎంతగా చెప్పిచూసిన పిల్లవాడిలో మార్పేమిలేదు. పెళ్లి చేసినా మారక పోవడం చేత ఇంటినుండి వెళ్లగొడితే, పాకను కట్టుకుని తన భక్తి కార్యక్రమలు కొనసాగించేవారు రవిదాస్.

వివాహం : రవిదాస్ లో ఎన్నిసార్లు చెప్పినా మార్పులేనందున, 12 ఏళ్ల వయసులో రవిదాస్ కు లోనాదేవి తో వివాహం చేస్తాడు. లోనాదేవి చక్కని గుణవతి, భార్యగా భర్తకు అనుగుణంగా నడచుకునే ఇల్లాలు. అంతేగకుండా భర్త పాడే తత్వాలు, కీర్తనలు తానూ వింటూ, నేర్చుకుని వాటిని భద్రపరచేది. వీరిది అన్యోన్య దాంపత్యం.

రవిదాస్ భక్తి మార్గంలో.. సమతా తత్వం : రవిదాస్ ప్రతిరోజు ఉదయమే గంగానది లో ఈత కొట్టి, స్నానం చెసి రావటం, తాను నేర్చుకున్న భక్తి గీతాలతో, ఎంతో పద్దతిగా గడిపేవారు. పుట్టిన కులం కారణంగా తనను బ్రహ్మణీయ సమాజం ఎన్ని రకాలుగా అవమానించినా, పట్టుదలతో, భక్తి శ్రద్ధలతో ఎదుగుతూ, సంత్ ల స్థాయి కెదిగారు. భారతీయ సమాజం నైతికంగా పతనానికి మూల కారణం బ్రాహ్మణ భావజాలం, కులాల విభజనగా బోధించేవారు. నిజానికి రవిదాస్ గొప్ప రామభక్తుడే, కాని రామునిపై గుడ్డిగా భక్తిని ప్రచారం చేయలేదు. కింది కులాలైన చమర్లు, బంగీల మద్య సమైక్యత కోరుకున్నాడు. శ్రమజీవులైన మీరు ఒక్కటిగా కలసి జీవించాలన్నారు. అది " తేనెటీగల గుంపును చూసి ఐక్యతను నేర్చుకోండి, వాటిలాగే కలసి జీవించండి, అప్పుడే మిమ్మల్ని వేధించే బ్రాహ్మణ వర్గాలు మీకు దూరంగా భయపడి వుంటారని " అన్నారు. రవిదాస్ బోధనలు కానీ, గేయాలు, భజన గీతాలాపన కానీ తన వర్గమైన పామర జనాన్ని ఎంతగానో ఆకర్షించేవి. అంతే గాకుండా పండితులు, రాజ కుటుంబీకులను సైతం ఆకట్టుకునేవి. వారంతా రవిదాస్ శిష్యులై వారి వెంట నడిచేవారు. ఆనాటి మత మార్పిడుల ఒత్తిడిలో రవిదాస్ పై కూడా ముస్లిం మతం స్వీకరించమని ఎంతో వత్తిడి చేసాడు 'వీర్ సద్ద '. చివరికి రవిదాస్ యొక్క ఆధ్యాత్మిక ప్రభోదాల కారణంగా వీర్ సద్ద ప్రభావితడై తన పేరును రామదాసు గా మార్చుకుని, రవిదాస్ శిష్యులలో ఒకడిగా మారిపోయారు.

అవి రవిదాస్ గీతాలరూపంలో వెలువరించారు. అది వేద ధర్మం ప్రాచీన మైనదని, సత్యమైనదని, నేనెందుకు ఖురాన్ చదవాలని, మిగిలినవన్నీ భ్రమలు కపోల కల్పితలని, వేద వాక్యాలు ఉత్తమ మైనవని, నిర్మలజ్ఞానాన్ని అందించేవని, ఇలాంటి మతాన్ని వీడి, నేనెందుకు ఖురాన్ చదవాలన్నాడు ఎంతో గొప్ప వేద విజ్ఞాన దాసుడు సంత్ శిరోమణి రవిదాస్. వీరికి వేద విజ్ఞానం పట్ల అపారమైన భక్తిశ్రద్ధలుండేవి.

రవిదాస్ బోధనల్లో చైతన్యం : ఈ మతాలు, కులాలు, దేవుళ్ళందరూ మానవత్వం తరువాతేనని ప్రభోదించారు రవిదాస్. తనను తాను చమర్ గా పరిచయం చేస్కుంటూనే ఇలా అంటారు : మేము మసీదును అసహ్యించు కోవడం లేదు, దేవాలయాన్ని ప్రేమించడం లేదు, రెండింటిలో అల్లా, ఈశ్వరుడు, రాముడు ఎవరూ లేరు. వ్యర్థమైన పూజలు పునస్కారాలు వదిలేయాలని, ప్రశాంత మైన మనసుతో ప్రజలకు సేవ చేయాలన్నారు. అక్కడ కులమత ప్రస్తావన ఉండకూడ దన్నారు. ఈ కులాలను దేవుడు సృష్టించలేదు. బ్రాహ్మణులే వారు కూచుని తినడానికి, సేవలు చేయించు కోడానికి, ఈ వర్ణ వ్యవస్థను సృష్టించి, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర కులాలుగా, బానిస శూద్రులుగా వేర్పాటు చేశారు. మనిషి పీల్చే గాలి బ్రాహ్మణుడైనా, అస్పృశ్యుడైనా ఒకటే కదా అన్నారు. బ్రహ్మణధిపత్యం చాలా కఠినంగా వున్న రోజుల్లోనే, బ్రహ్మనిజంపై వ్యతిరేకించారంటే మాటలు కాదు. ఎన్నో వ్యతిరేకతలను ఎదుర్కొంటూనే వ్యక్తిత్వంతో నిలదొక్కుకున్నారు రవిదాస్. గుణ రహితుడైన బ్రాహ్మణుడికంటే, చండాలుడైన గుణవంతుడిని పూజించటం మేలన్నాడు. మనిషి కులాన్ని బట్టి ఉన్నతుడు కాలేడని, చేసే పనులనుబట్టి, వారి గుణాన్ని బట్టి గొప్పవారిగా గుర్తింప బడుతారన్నారు రవిదాస్.

బౌద్ధం –రవిదాస్ భక్తి మార్గం : బౌద్ధం ప్రభోదాలు, సాహిత్యం ఆనాటి పాలకులపైనే కాకుండా సమాజం పై కూడా విపరీత ప్రభావం చూపింది. ఆ తర్వాతి కాలంలో సంత్ రవిదాస్ భక్తి మార్గం, సాహిత్యం కూడా బుద్దుని బోధనల ప్రభావమేనని స్పష్టంగా తెలుస్తోంది. బుద్దుని అష్టాంగ మార్గాలు, రవిదాస్ సాధన మార్గానికి సమీప పోలికలు కన్పిస్తాయి. బౌద్ధ భిక్షువుల ద్వారా సాధువులు జ్ఞానాన్ని పొందినట్లుగా అవగతమౌతుంది.

సంత్ రవిదాస్ అష్టాంగ మార్గాలు ఈ విధంగా వున్నాయి : సదన్, సేవా, సంత్ –సాధువు ఈ మూడు బాహ్యాంగాలు, పేరు, ధ్యానం, ఇష్టం లేదా కోరిక ఈ మూడు లోపల వున్నవి, ఇక ప్రేమ, విలయ్ (సంధి ) ఇవన్నీ రవిదాస్ బోధించినవి. వీరిద్దరూ సమసమాజాన్ని కోరుకున్నారు, వీరి మార్గం లక్ష్యం ఒక్కటే, కర్మ కాండలను వ్యతిరేకిస్తారు, మూఢ నమ్మకాలను, బ్రాహ్మణధిపత్యాన్ని, దురాచారాలను, భక్తి పేరిట మోసాలను ఖండించారు.

పంచశీల సామీప్యతలు :

రవిదాస్ భోదనలోకూడా .. జీవహింస చేయరాదు, అత్యాశ కూడదు, స్త్రీ ఏక పతివ్రతం పాటించాలి, అసత్యాలు మాట్లాడరాదు, మధ్యపానీయాలు సేవించిరాదు. వీటి గురించి పూర్తిగా వివరిన్తూ.. 1)జీవం బ్రహ్మ సమానమన్నారు, 2)మనిషి కష్టార్జితంతో జీవించాలి,

3) కామక్రోధ మోహలతో జీవితాలు నాశనం చేసుకోరాదు 4)సత్యం పలుకని వారి జీవితాలు మరణించిన వారితో సమానం 5)శుద్ధ గంగాజలంతో తయారు చేసిన మద్యపానీయమైనా సరే దానిని కూడా ఎవ్వరూ సేవించరాదు.. ఇలా రవిదాస్ తన పంచశీలను ప్రజలకు తెలిపారు.

రవిదాస్ ద్వారా స్త్రీలలో విప్లవం :

అప్పటి సాంఘిక కట్టుబాట్లలో స్త్రీ ని సాధువుగా మారడానికి హిందూ ధర్మ శాస్త్రాలు అంగీకరించవు. స్త్రీలకు సమానత్వం,విద్య నిషేదం, . అలాంటి రోజులలో సంత్ రవిదాస్ బోధనలకు ఆకర్షితులై, కట్టుబాట్లు తెంచుకుని రాజరికపు రాణులనుండి, సాధారణ స్త్రీలు కూడా స్వచ్ఛందంగా ముందుకు సంత్వల ద్వారా దీక్ష తీస్కుని సన్యాసినులుగా మారారు. అది విప్లవాత్మకం.

సంత్ రవిదాస్ కు పునర్వైభవం –. అంబేద్కర్ ప్రముఖ పాత్ర :

నిజానికి భారత రాజ్యాంగకర్త . అంబేద్కర్ కృషి వల్లనే భారతీయ మతంలో ఆధునిక మార్పులు చోటు చేసుకున్నాయి. బౌద్ధం స్వీకరించిన తర్వాతే భారత్ లో పుట్టి విదేశాల్లో విస్తరించి, తిరిగి భారత్ లో విరాజిల్లుతోంది, ప్రజల్లో చైతన్యం కలిగిస్తోంది. అంబేద్కర్ గురువులుగా స్వీకరించిన వారిలో భక్త కబీర్, సంత్ రవిదాస్ లుండటం విశేషం. సంత్ రవిదాస్ పుట్టుక కారణంగా, సరైన గుర్తింపు లేని రోజుల్లో, వారిని పునర్వైభవానికి తీసుకు వచ్చారు అంబేద్కర్ కృషి వల్ల.

శోభా యాత్రలు : హిందూ మత చాందసాల నెదురించిన రవిదాస్ గౌరవాన్ని, విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే " గురువిదాస్ శోభా యాత్రల " ఆనవాయితీని ఏర్పాటు చేసి, మొట్టమొదట ప్రారంభించినది %ఎతీ% అంబేద్కర్ కావడం గొప్ప విశేషం. ఢిల్లీలో ప్రతియేటా రవిదాస్ జయంతి ఉత్సవాలను శోభాయాత్రల పేరిట నిర్వహణ కోసం %ఎతీ. దీ=% అంబేద్కర్ ఆధ్వర్యంలో " గురు రవిదాస్ జయంత్యుత్సవ కమిటీ "ని ఏర్పాటుచేశారు. తానే దీనిని రిజిస్ట్రేషన్ కూడా చేయించి, ప్రతియేటా ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగేలా, కమిటీకి నియమ నిబంధనలు, విధి విధానాలు రూపకల్పన చేశారు అంబేద్కరే. మొట్టమొదటి శోభాయాత్ర ఢిల్లీలోని ఎర్రకోట నుండీ ప్రధాన వీధులగుండా సాగుతూ దేవ్ నగర్ లోని" రవిదాస్ విశ్రామ ధామం " లో "అంటరాని కులాల సమైక్య ర్యాలీ ' తో ఘనంగా ముగిసింది. ఈ శోభయాత్రల కెందరో మేధావి వర్గం వారు భాగస్వాము లయ్యారు. శోభయాత్రల నిర్వహించే ప్రక్రియను పంజాబ్ నుండే గాకుండా యావత్భారత మంతటా నిర్వహించడం విశేషం. శోభయాత్రల కమిటీలు దేశమంతటా ఏర్పటై, కింది కులాల్లో చైతన్యం, ఐక్యత బలపడుతూ, బల నిరూపణ వరకూ వచ్చింది. ఏనుగుల ప్రదర్శన ఏర్పాటు అనేది కూడా మరో చరిత్రాత్మకం. (అప్పటికే అంబేద్కర్ ఆలోచన విధానం లోనే ఏనుగుకు ఇచ్చిన ప్రాముఖ్యత ఓ రాజకీయ పార్టీగుర్తుగా, బహుజన సంకేతం కావడం ఆయన దార్శనికతకు నిదర్శనం. ) దశాబ్దాల క్రితమే అంబేద్కర్ ఎంతో విశాల దృక్పధం తో సంత్ రవిదాస్ జీవితాన్ని స్ఫూర్తి గా తీస్కొని, వారి యాత్రలకు తానే ప్రచార బాధ్యతలు స్వీకరించడం అనేది నేటి అంటరాని కులాల వారందరూ ఆదర్శంగా తీసుకోవాలి.బౌద్ధ సిద్ధంతాలు, రవిదాస్ భక్తి ఉద్యమాలు రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కు కీలక పాత్ర పోషించా యనటంలో సందేహం లేదనుకుంటాను.

అంబేద్కర్ రాసిన "అంటరానివారు ఎవరు? ఎందుకు?" గ్రంధాన్ని సంత్ రవిదాస్ మరియు అస్పృశ్య కులాల సంత్ లకు అంకిత మిచ్చారు. ఢిల్లీ లోని రాంలీలా తర్వాత అతి గొప్పగా చెప్పుకునేది గురురవిదాస్ జయంతి శోభయాత్ర కావడం చరిత్రత్మకం. ఢిల్లీలోని కరోల్ బాగ్, దేవ్ నగర్ లో ఉన్నటువంటి గురురవిదాస్ దేవాలయాల స్థలాలను అంబేద్కరే కొని ఇచ్చాడంటే వారి సమైక్య భావనకు నిదర్శనం.రవిదాస్ జీవితంలో మరికొన్ని : రవిదాస్ ఆలోచన లను ప్రజల్లోకి ప్రచారం చేసిన ముగ్గురు..ఆది హిదూ ధర్మం స్వామి అచ్యుతనంద, ఆది ధర్మ నంస్థపకులు బాబా మంగురామ్,అంబేద్కర్ (రాజ్యాంగనిర్మాత ).రవిదాస్ పుట్టిన ఉత్తరప్రదేశ్ కాకుండా పంజాబ్ రాజస్థాన్ కు చెందిన సిక్కులు గురూజీని తమ మతంలో రూపంగా భావించారు. బెహంజి మాయావతి ఒక జిల్లా కు 'గురురవిదాస్ నగర్ ' పేరిట నామకరణం చేశారు. రవిదాస్ జన్మస్థలం నేడు పుణ్యక్షేత్రం. ఇక్కడొక పాఠశాల, గురులంగర్, భక్తుల వసతి కొరకు ధర్మశాలలు ఏర్పాటు చేశారు. దేశ విదేశాల్లో రవిదాస్ దర్శనీయ క్షేత్రాలున్నాయి. .'రవిదాస్ సభ' పేరిట సంఘాలున్నాయి. తర్వాతి కాలంలో 'ఇండియన్ వెల్ఫేర్ అసోసియేషన్ 'ఏర్పాటు, ఇందులో సంత్ రవిదాస్, అంబేద్కర్ ల సమైక్య ప్రచారానికి అంకురార్పణ జరిగింది. 1968లో ఉల్వేంటన్ లో 'రవిదాస్ మందిరం' సిక్కుల గురుద్వారా తరహాలో నిర్మితమైంది ఇందులో గురురవిదాస్, గురునానక్,వాల్మీకి ఈ ముగ్గురి ఫోటోలున్నాయి.చివరి దశలో రవిదాస్ : చిత్తోడ్ మహారాజు ఆహ్వానం మేరకు రవిదాస్ దంపతులు చిత్తోడ్ వెళ్లి అక్కడే కొంతకాలం వున్నారు. ఆ కోటలోనే తన 120వ యేట ఈ లోకం వీడి, శాశ్వతంగా విశ్వంలో కలసిపోయారు. తాను జీవించిన కాలంలో ఎలాంటి స్వార్థంలేకుండా, నిరాడంబర జీవితాన్ని గడిపారు. నమ్మిన భక్తి మార్గం లోనే, సమాజం కోసమే తన జ్ఞాన బోధలతో ప్రజల మధ్యనే గడిపారు.

రవిదాస్ ప్రవచనాలు :

సంత్ రవిదాస్ ఎన్నో ప్రవచనాలు, సమతా బోధలు చేశారు, వాటిలో ఎవరూ ఎవరినీ కులం అడుగరాదు,

–శ్రామికులు కష్టించి పనిచేసి ధనం సంపాదించి, మీ దరిద్రం పోగొట్టుకోవాలి

, –మూఢనమ్మకాలు, మూఢ భక్తి విడనాడాలి

–కులాలను దేవుడు సృష్టించలేదు

– మనిషి కులాన్ని బట్టి ఉన్నతుడు కాలేడు, గుణంతో పనులతో గొప్పవాడవుతాడు.

మీరాబాయి శ్రీ కృష్ణుడికోసం ప్రార్థనలు చేసిన మండపంలోనే రవిదాస్ యొక్క పాద చిహ్నాలు భక్తులందరికి దర్శనీయం

రవిదాస్ దేవాలయాలు దేశ విదేశాలలో ధార్మిక, సామాజిక, శ్రద్దా కేంద్రాలుగా ప్రేరణ కేంద్రాలుగా స్ఫూర్తి నిస్తున్నాయి. 120 సంవత్సరాలు తనకులవృత్తి చెప్పులు కుట్టుకుంటూనే జీవితాన్ని కొనసాగించాడు సంత్ రవిదాస్. భక్తి మార్గంలో అత్యంత పవిత్రంగా ఆచరించారు. వీరి భక్తి తత్త్వం సమత్వ సమాజాన్ని కోరుతుంది, భక్తి మార్గం ద్వారా సామాజిక మార్పును ఆశించాడు. అది నాటికీ నేటికీ ఎప్పటికీ భారతీయ విశిష్టతకు సంత్ రవిదాస్ జీవితం కులమతాల కతీతమైన, పరమ పవిత్ర సర్వ వేద మంత్రం. సదా మనమందరం పటిస్తూ, పాటిస్తూ, ప్రచారం చేస్తే అదే సంత్ శిరోమణి రవిదాస్ కు మనం సమర్పించే నిజమైన ఘనమైన నివాళి.

దాసన్నగారి కృష్ణమూర్తి
మహాబోధి సాహిత్య వేదిక,
అనంతపురం,
9492623578

## ఘనంగాసంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 283 వ జ యంతి వేడుకలు



మైలవరం ఫిబ్రవరి15 (ప్రజాపాలన ప్రతినిధి:లంబాడీ కులస్థుల అరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరా జ్ 283 వ జయంతి వేడుకలు పార్టీ కా ర్యాలయం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు ము ఖ్య అతిథిగా పాల్గొని సేవాలాల్ మహరాజ్ చిత్ర ప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతరం మండల పరిధిలో పోరాటనగర్ కు చెందిన వికలాంగురాలు అజ్మీరా గా యత్రి కి శాసనసభ్యులు సహకారంతో ఏర్పాటుచేసిన ట్రై సైకిల్ ను అందజేశారుఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు లంబాడీ సోదరులు పా ల్గొన్నారు.

## నందిగామ రూపు రేఖల్ని మారుస్తాం ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ ఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీ వల కాలంలో నందిగామ పట్టణాన్ని అనేక రకాలైన అభివృద్ధి పనులు చేయడం ప్రారంభించారు దానిలో భాగంగా రోడ్ల విస్తరణ కాలువలు తదితర ప నులకు శంకుస్థాపన భావించారు సుమారు 180 కోట్ల తో నం దిగామ పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దటానికి ఎ మ్మెల్యే మొండితోక జగన్మోహనరావు పూనుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్ద ఎత్తు న సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చే శారుపట్టణ అభివృద్ధి లో విశేష కృషి చేస్తున్న నగర పంచాయతీ కమిషనర్ – అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇం జనీర్ – శానిటరీ ఇన్స్పెక్టర్ లను అభినందించి, సత్క రించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాలతో పా టు – గ్రామాలు వార్డులలో సిసి రోడ్లు – డ్రైనేజీలు ని ర్మాణాలు – వాటర్ పైప్ లైన్ల నిర్మాణాలతో పాటు ప లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు, పట్ట ణంలో చేపట్టిన అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు , నందిగామ పట్టణాన్ని గతంలో ఏ ప్రజాప్రతినిధులు– రాజకీయ పార్టీలు చేయనంత అభివృద్ధి చేస్తున్నామని చెప్పా రు అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణా లను పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. నగర పంచాయతీ అభివృద్ధిలో విశేష కృషి చేస్తున్న చైర్మన్ మండవ వరలక్ష్మి ,కమిషనర్ డాక్టర్ జయరాం , అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ రెడ్డి లను ఎమ్మెల్యే అభినం దించి శాలువాలతో సత్కరించారు. అనంతరం పట్ట ణంలోని 8 వ వార్డులో జగనన్న స్వచ్ఛ సంకల్పం– క్లీన్ ఆంధ్రప్రదేశ్ –క్లీన్ నందిగామ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మూడు రకాల చెత్త డబ్బాలనుఅందజేశారు కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ లు మా డుగుల నాగరత్నం– ఓర్సు లక్ష్మి , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు , నగర పం చాయతీ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు ,వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి గురైన బాలిక తల్లిదండ్రులకు 50వేల రూపాయలు తక్షణ సహాయం అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



కంచికచర్ల ఫిబ్రవరి 15 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోకీసరలో అత్యాచారం – హత్యకు గురైన బాలి క తల్లిదండ్రులకు ప్రభుత్వం తరపున తక్షణ సహా యంగా మంజూరైన రూ.50 వేల చెక్కును ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు అందజేశారుకం చికచర్ల మండలం లోని కీసర ఇన్వెంటా ఫ్యాక్టరీ వద్ద సుబాబుల్ తోటలో సొంత బాబాయి చేతిలో అత్యా చారం –హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులను ఎమ్మె ల్యే పరామర్శించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చిన్నారిపై జరిగిన ఘటన బాధ కలిగించిందని , నిందితుడిని పట్టుకొని పోలీసులు రిమాండ్ కు తర లించారని, నేరస్తుడికి కఠిన శిక్ష పడేలా చేస్తామని తె లిపారు , బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎ మ్మార్వో రాజకుమారి ,జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి , సర్పంచ్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ప్రచార రథం ప్రారంభోత్సవం



రాజమహేంద్రవరం : ప్రజా పాలన ప్రతినిది :పవిత్ర గోదావరి తీరాన వేంచేసియున్న శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామి వారికి మహాశివరాత్రి రోజున జరిగే రథోత్సవంపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు ప్రచార రథాన్ని ఏర్పాటు చేసారు. స్థానిక కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఈ ప్రచార రథాన్ని శివభక్తుడు ఏడిద వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ ప్రచార రథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైఎస్ఆర్సిపి సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం కొబ్బరి కాయ కొట్టి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి శ్రీనివాస్, నిమిషకవి వెంకటేష్, గార్లపాటి సూర్యనారాయణ,గొల్లపల్లి శ్రీనివాస్, అద్దేపల్లి శ్రీనివాస్, కె. జగదీష్, అడపా రాజు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో క్రీడాకారులు రాణించాలి..

రాజమండ్రి (సిటీ) ప్రజాపాలన ప్రతినిధి,ఫిబ్రవరి 16: క్రీడా కారులు జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. సోమవారం రాత్రి( జే పి ఎల్ ) జక్కంపూడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీ లు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి రాజమహేంద్రవరానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. జక్కంపూడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్లో 16 టీమ్ లు, 17 రోజులపాటు నిర్వహించడం జరిగిందన్నారు. తన తండ్రి మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు క్రీడాకారులను ప్రోత్సహించేవారని తెలిపారు. కబడి బాస్కెట్ బాల్ లో క్రీడాకారులను ప్రోత్సహించారని పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని సూచించారు. రానున్న రోజుల్లో క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. క్రికెట్ టోర్నమెంట్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ తన తండ్రి మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు గారి హయాంలో క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగిందని రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జక్కంపూడి ప్రీమియర్ లీగ్ ను సమర్ధవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ క్రీడలు అనేవి స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పేందుకు ఎంతో దోహదం చేస్తాయని అంతేకాక మానసిక ఉ ల్లాసానికి ఎంతో ముఖ్యమైనవి ఆమె తెలియజేశారు. గతంలో రాజమహేంద్రవరంలో ఎంతో



మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం జరిగిందని వారిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడాకారులు ముందుకు సాగాలన్నారు. దివంగత నేత జక్కంపూడి రామ్మోహన్రావు క్రీడలను ఎంతో ప్రోత్సహించేవారాని అదే స్ఫూర్తితో జక్కంపూడి రాజా,జక్కంపూడి గణేష్ తమ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తున్నారని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్ రావు గారి పేరు మీద క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహించడం ఎంతో హర్షించదగిన విషయమని ఆయన అన్నారు. జక్కంపూడి గణేష్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని,ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పంతం కొండల రావు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడాకారులకు గెలుపోటములు సహజమని ఆయన అన్నారు. జక్కంపూడి గణేష్ నిరంతరం ప్రజాసేవలో తరించి, ఎవరికీ ఎటువంటి కష్టం వచ్చినా వారిని ఆదుకోవడం తో పాటు అందరి మన్ననలు పొందుతురాన్నారు. జక్కంపూడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విన్నర్స్ టీమ్ వాసు వారియర్స్ టీంకు ట్రోఫీ పాటు లక్ష రూపాయల బహుమతిని జక్కంపూడి విజయలక్ష్మి జక్కంపూడి రాజా గణేష్ చేతుల మీదుగా అందజేశారు.

రన్నర్స్ టీం అజ్జరపు లయన్స్ ట్రాఫిక్ తో పాటు 50 వేల బహుమతిని శివరామ సుబ్రహ్మణ్యం పంతం కొండల రావు చేతులమీదుగా అందజేశారు. అజ్జరపు లయన్స్ తరపున మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎం శ్రీనివాస్ కు ట్రోఫీ తో పాటు 10 వేల రూపాయలతో పాటు ట్రోఫీని అందజేశారు. బెస్ట్ బ్యాట్స్ మాన్ వాసు వారియర్స్ టీం చెందిన ధీరజ్ పదివేల రూపాయలతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్క శ్రీ గణేష్,బొంత శ్రీహరి,అడపా అనిల్,కందకం శ్రీను,కాతేరు మురళి,కొండవీటి ప్రభాకర్, రాము,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా - వైద్యం ను ప్రభుత్వమే నిర్వహించాలి

రాజమండ్రి (సిటీ) ప్రజా పాలన ప్రతినిధి,ఫిబ్రవరి 16:విద్యార్థుల కుటుంబాలను, రోగులను ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యం రాబందుల వలే పీక్కుని తింటున్నా రని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆవేదన చెందారు. మార్కెట్ లో లభించే ప్రతి ఆహార ప్రధార్థం కలుషితం గాను, రసాయనికంగాను లభిస్తున్నాయని, ఆరోగ్య శాఖ, విజిలెన్సు %డ% ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత ఇతర శాఖలు అవినీతి కూపంలో కూరుకుపోయి నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తు కలుషిత, రసాయనిక ఆహార ప్రధార్థాలను ప్రోత్సహిస్తు ప్రజల అనారోగ్యాలకు కారకులైతున్నారని, పసి పిల్లల ఆరోగ్యాలకు, యువత ఆరోగ్యా లకు నేడు భద్రత లేదని, ప్రభుత్వ వైద్య శాలలు పనితీరు అంతంత మాత్రమే నని, ప్రభుత్వ ఆసుపత్రు ల్లో వైద్యులు కొన్ని గంటలు మాత్రమే వైద్య సేవలకు అందు బాటులో వుంటున్నారని, ఎక్కువ శాతం ప్రయివేట్ వైద్య వ్యాపారం లో అధిక సమయం గడుపుతార ని, ప్రయివేట్ ఆసుపత్రుల్లో రోగి నుండి సొమ్ములు ఖర్చు పెట్టించటంపై వున్న ఆశక్తి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే నారాయణుడి హృదయం వుండదని, వేళ్ళమీద లెక్కపెట్టే విధంగా అతి కొద్ది మంది గొప్ప వైద్యులు మాత్రమే ఉ ండటం బాధాకరమని ఆయన తీవ్ర మనస్తాపం చెందారు. విద్యా, వైద్యం ఖరీదైన వ్యాపారంగా మార్చేసారని, రాజ్యాంగ బద్దమైన ప్రాధిమిక హక్కు ను ప్రయివేట్, కార్పొరేట్ శక్తుల కబంద హస్తాలలో నేటి పాలకులు తాకట్టు పెట్టారని, పాలకులు వ్యూహాత్మకంగానే ప్రభుత్వ విద్యా వైద్యం పై ప్రజలకు నమ్మకం లేకుండా భయబ్రాంతులకు గురిచేస్తు ప్రయివేట్ కార్పొరేట్ విద్యా వైద్యం ను ప్రోత్సహిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన పరికరాలు వున్నా అవి రోగులకు ఉపయోగ పడని విధంగా నిర్వీర్యం చేస్తు ప్రయివేట్ వ్యాపారంను ముందుకు నడిపిస్తున్నారని, ప్రయివేట్ కేంద్రాల యాజమాన్యం నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ముఖ్యమైన సిబ్బంది ముడుపులు తీసుకుంటున్నారని, ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం అయితే అధిక ఫీజులతోను, అనవసరమైన అనధికార ఫీజులతోను విద్యార్థుల కుటింబీకులను కాబోలు వడ్డి వ్యాపారస్తులను మై మరిపిస్తున్నా రని, ఫీజులు చెల్లించటంలో కాస్త ఆలస్యం అయితే విద్యార్థులను క్లాసులకు రానీయకపోవటం, ఆన్ లైన్ క్లాసులు కట్ చేయటం, పరీక్ష ల వేళ ఆల్ టిక్కెట్ ఇవ్వకపోవడం, తోటి విద్యార్థుల ముందు అవమానించటం లాంటి పనులు చేస్తు విద్యను కాబోలు వ్యాపారంగా మార్చేసారని, సంబంధిత అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు చోద్యం చూస్తుందని ఆయన విమర్శించారు. స్రభకు ఆర్పిసి నగర సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.



ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ కాసా రాజు,దుడ్డె త్రినాధ్, లంక దుర్గాప్రసాద్, దుడ్డె సురేష్, వర్ధనపు శరత్ కుమార్, పి. ప్రసాద్, వాడపల్లి జ్యోతిష్, వల్లి శ్రీనివాసరావు, వల్లి వెంకటేష్, పిల్లాడి ఆంజనేయులు, మార్త ప్రభాకర్, ముదపాక రామకృష్ణ ,రెడ్డి స్వర్ణ లత, కోట సుశీల, బత్తుల సూర్యనారాయణ తదితరులు పాల్గొనియున్నారు.

## స్వచ్ఛ సత్తెనపల్లె లక్ష్యం.. అందరి భాగస్వామ్యంతోనే సాధ్యం



సత్తెనపల్లి ప్రజాపాలన:స్వచ్ఛసత్తెనపల్లె మన లక్ష్యమని,అందరి భాగస్వామ్యం తోనే ఇది సాధ్యమవుతుందని శాసనసభ్యులు లిఅంబటి రాంబాబులి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డు కౌన్సిలర్ పెద్దింటి గోవిందమ్మ,వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబటి మాట్లాడుతూ.. పారిశుధ్యం మెరుగు పరిచేందుకు, చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. వ్యర్థాల నిర్వహణపై గృహిణులకు స్పష్టమైన అవగాహన కలిగిన కలిగి ఉండాలన్నారు.ప్రతీ గృహిణి దీనికి సహకరించాలని సూచించారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు.కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ ప్రతి వార్డు లోనూ దాతల సహకారంతో డస్ట్ బిన్ లను అందిస్తున్నామన్నారు. ఇది మన శాసన సభ్యులు వారి ఆలోచన అన్నారు. డస్ట్ బిన్ లను మీకు అందిస్తున్న ఉద్దేశాన్ని తెలుసుకొని మీ నివాసాలలో వచ్చే వ్యర్థాలను వేరు చేసి స్వచ్ఛ సత్తెనపల్లి కి సహకరించాలన్నారు. అనంతరం డస్ట్ బిన్ దాతలను, కార్యక్రమాలకు సహకరించిన వారిని ఘనంగా సన్మానించారు. స్థానిక వార్డు మహిళలకు రెండు రకాల డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ తులసి,సాంబశివరావు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, కోఆప్షన్ సహారా మౌలాలి,ఆకుల హనుమంతరావు, కుకుట్ల శ్రీను, చుక్కా మోషే ,సధనం హరి,సంకుల తిరుపతి రావు(తిరుమల), సచివాలయ సిబ్బంది, వాలంటిర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.

## సి.ఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన హితకారిణి సమాజం చైర్మన్ కాశి ముని కుమారి



తాడేపల్లి: ప్రజా పాలన ప్రతినిధి, ఫిబ్రవరి 16:హితకారిణి సమాజం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాక మొదటి సారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి కేంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపిన హితకారిణి సమాజం చైర్మన్ కాశి ముని కుమారి. సంఘ సంస్కర్త వీరేశలింగం స్థాపించిన హితకారిణి సమాజం పరిధిలోని విద్యా సంస్థల పరిస్థితులను వివరించి, పలు అభివృద్ధి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ లోని సభ్యులంతా సమన్వయంతో పనిచేసి ప్రజా ప్రతినిధులు, పార్టీ పెద్దల సహకారంతో పలు కార్యక్రమాలు చేపట్టి విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## దళితుడు కాపారపు బాబ్జి అతని కుటుంబ సభ్యుల పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



తూర్పు గోదావరి జిల్లా (కోటనందూరు )ప్రజా పాలన ప్రతినిధి: మండలం కొట్టాం గ్రామంలో ఇటీవల భూమి తగాదా విషయంలో దళిత కుటుంబానికి చెందిన కాపారపు బాబ్జి అతని భార్య తల్లి మీద దాడి చేసి తీవ్రంగా గాయపరచడాని తుని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు పెదపూడి గవరయ్య మాదిగ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గవరయ్య మాదిగ మాట్లాడుతూ భూమి విషయమై కాపారపు బాబ్జీ కి సంబంధించిన భూమిని రెవెన్యూ రికార్డులు కు ఎక్కించు మని స్థానిక తాసిల్దార్ వారికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోగా అగ్రవర్ణాల పెత్తందారుల తో కలిసి దాడి చేయించడం ఎంతో దురదృష్టకరమని దళితుడు అని చూడకుండా తాసిల్దార్ చేయించిన ఈ దురాగతానికి నిరసనగా 16–2–22 వ తేదీన కోటనందూరు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా తూర్పు గోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొండేపూడి శ్యాంబాబు ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తామని దీనికి పెద్ద ఎత్తున దళితులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరి ఉ న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు డొక్కా అజయ్ బాబు మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ డివిజనల్ నాయకులు అరుగుల మోసే మాదిగ కోటనందూరు మండల ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నందిగా సంజీవరావు ఆరుగురు సతీష్ కా కాడ నూకరాజు మామిడి భూషణం విశాఖ జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ ఏడిద సత్యనారాయణ మాదిగ అన్నవరం ఎమ్మార్పీఎస్ నాయకులు పలివెల సతీష్ ద్రాక్షారం సత్తిబాబు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



విజయవాడ ఫిబ్రవరి 15 ప్రజాపాలన ప్రతినిధి:విజ యవాడలోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడా నికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప లువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల్లో వారిద్దరి నైతికత ఆదర్శం..





రాజమండ్రి (సిటీ)ప్రజా పాలన ప్రతినిధి,ఫిబ్రవరి 16: సమాచారం పత్రిక సంపాదకులు గంధం నాగసుబ్రహ్మణ్యం, నీటి పారుదల రంగ నిపుణుడు, సీనియర్ జర్నలిస్టు నిమ్మకాయల రంగనాథ్ లు జర్నలిజంలో నైతిక విలువలకు కట్టుబడి వృత్తిని కొనసాగించారని పలువురు రాజకీయ ప్రముఖులు, సీనియర్ పాత్రికేయులు పేర్కొన్నారు. సమాచారం సంపాదకుడు నాగసుహ్మణ్యం 18వ సంస్మరణ సభ, ఇటీవలే మృతిచెందిన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మకాయల రంగనాథ్ సంతాప సభ ది రాజమండ్రి ప్రెస్లబ్లో సోమవారం జరిగింది. ప్రెస్లబ్ గౌరవ అధ్యక్షుడు మండెల శ్రీరామ్మూర్తి, అధ్యక్షుడు కుడుపూడి పార్థసారధి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, రాజకీయ ప్రముఖులు వారి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి నల్లా రామారావు, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు నక్కా శ్రీనగేష్, టీకే విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ళ సుబ్బారావు, చాంబర్ మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్ జైన్, ప్రముఖ సినీనటుడు జిత్ మోహన్ చిత్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అల్లు బాబీ, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జిఎ భూషణ్బాబు, విఎస్ఎస్ కృష్ణకుమార్, సీనియర్ పాత్రికేయుడు పెద్దాడ నవీన్ తదితరులు హాజరయ్యారు. రంగనాథ్, సుబ్రహ్మణ్యంలు పత్రికా రంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. నీటి పారుదల రంగంలో అపారమైన అనుభంతో రంగనాథ్ జర్నలిస్టు వృత్తి ద్వారా అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. పత్రిక పేరునే ఇంటిపేరుగా మార్చుకున్న సమాచారం సుబ్రహ్మణ్యం పత్రికను నడిపిస్తూ నగర అభివృద్ధిపై తనదైన ముద్ర వేసారన్నారు. రంగనాథ్ ఇటీవలనే మృతిచెందారని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రంగనాథ్ కుమారుడు, డెక్కన్ క్రానికల్ హైదరాబాద్ బ్యూరో ఇన్చార్జ్ వంశీ, సమాచారం. సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు విజయకుమార్, గౌతమ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సీనియర్ ఫొటోగ్రాఫర్ ముసిని బాబులు, సిపిఐ నాయకుడు బొమ్మసాని రవి, వైసిపి నాయకుడు డాక్టర్ రాజశేఖర్, జాలా నటరాజ్, సీనియర్ పాత్రికేయులు శైలేంద్ర, దివాకర్, ఎన్. సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

## నరసరావుపేటకు మరో మంచినీటి రిజర్వాయర్ అత్యవసరం



నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట పల్నాడు జిల్లాకు ప్రధాన కేంద్రంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో నరసరావుపేట పట్టణానికి మరో మంచినీటి రిజర్వాయర్ అత్యవసరమని నవతరం పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. ఈరోజు నరసరావుపేటలోని నవతరం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు శాంతినగర్,నకరికల్లులో ఉన్న మంచినీటి రిజర్వాయర్ల వలన నరసరావుపేట పట్టణ ప్రజలకు రెండు పూటలా పుష్కలంగా మంచినీరు అందుతున్నాయని ఇప్పటికే పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ లో కూడా పెరగనున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని నూతన మంచినీటి రిజర్వాయర్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందని ఇప్పటికే నరసరావుపేట శివారు ప్రాంత ప్రజలు మంచినీటి ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని పల్నాడు జిల్లాకు ప్రధాన కేంద్రంగా ఉన్న నరసరావుపేటకు ఉగాది పండుగ నాటికి ప్రభుత్వయంత్రాంగం అంతా రానున్న నేపథ్యంలో నరసరావుపేట ఆర్డీవో,మున్సిపల్ కమీషనర్ తదితర ప్రభుత్వయంత్రాంగంతో స్థానిక నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి తక్షణమే మరోమంచినీటి రిజర్వాయర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంచేసి తగిన అనుమతులు మరియు సరిపడ నిధులు మంజూరు చేయించి భవిష్యత్ లో నరసరావుపేట పట్టణ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరముందని తెలిపారు.

# పారిశుద్ధ్య నిర్వహణ కరువైన కోటి గ్రామపంచాయతీ





కోరుకొండ: ప్రజా పాలన ప్రతినిధి ,ఫిబ్రవరి 16: కోటి గ్రామ పంచాయతీ నందు డెంగ్యూ కేసులు,టైఫాయిడ్,మలేరియా వంటి విష జ్వరాలు ఎక్కువగానే ఉన్నాయని గ్రామ పంచాయతీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామపంచాయతీ నందు పారిశుధ్య కార్మికులు అలాగే పంచాయతీ కార్యదర్శి... వంటి వారికి ప్రజా ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలను జారీ చేస్తూ పరిసరాల పారిశుభ్రతను కాపాడాల్సిన మండల ప్రజా పరిషత్ ఈ వార్డు అధికారికి ఈ గ్రామ ప్రజలు ఎన్నిసార్లు తెలియజేసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. పారిశుధ్ధ్య సంబంధిత మండల అధికారులు నామమాత్రపు తనిఖీలు చేపట్టినప్పుడు అడిగినంత ఇస్తే అంతా సవ్యంగానే ఉందని రాసేస్తారనే ఆరోపణలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి. ఇందుచేత నేమో మండలంలో పలుగ్రామ పంచాయతీలలో పరిసరాలు పలుచోట్ల అపరిశుభ్రంగా ఉన్నా,డ్రైనేజీలు దుర్వాసనతో పొంగిపొర్లుతున్నా స్పందించడం లేదనీ భయంకరమైన ఈగలు దోమలతో మండల ప్రజలు రోగాల బారిన పడుతూ మరణిస్తున్నా.. మండల అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు ప్రజలు. మండలంలో ఎక్కువగానే పలువురు డెంగ్యూ కేసులతో మరణిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇక పారిశుధ్ధ్య అధికారి గ్రామాల్లో పర్యటించిన దాఖలాలు లేవని మండల ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించడం లేదని ప్రజలు తెలియజేస్తున్నారు. కోటి గ్రామంలో సంవత్సరానికి పైగా అపరిశుభ్రమైన పరిసరాలలో ముగ్గు బ్లీచింగ్ జల్లడం లేదనీ డ్రైనేజీ లలో మురుగును తొలగించి శుభ్రతను కాపాడే కార్యక్రమాలు చేయడం లేదని గ్రామస్థులు తెలియజేస్తున్నారు. ఈ గ్రామ దళితవాడల్లో ఏళ్ల తరబడి ఈ పరిస్థితి మాకు తప్పడం లేదని వారు అంటున్నారు. ఈ గ్రామ సమీపంలోనే చెత్తాచెదారం వేయడం వలన దుర్వాసన వెదజల్లడంతో పలువురు బాటసారులు ఇబ్బందులను ఎదుర్కొంటారు. అపరిశుభ్ర వాతావరణం వలన దోమల వ్యాప్తి ఎదురౌతుందని తద్వారా చర్మవ్యాధులు ఊపిరితిత్తుల సమస్యలు,గుండె వ్యాధులు, శ్వాసకోన సమస్యలు అధికమవుతున్నాయని ప్రజలంటున్నారు. ఈ గ్రామం దళిత గిరిజన ప్రజలు పంచాయతీ కుళాయిల పైనే ఆధారపడి మంచినీటి అవసరాలను తీర్చుకోవడం అందరికీ తెలిసిందే.. ఈ గ్రామం నందు మంచినీటి వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయటం లేదంటూ తద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు అంటున్నారు. పూర్తి స్థాయిలో డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం వలన అపారిశుద్ధ్యం తిష్టవేసుకుని ఉందని పంచాయతీ సిబ్బంది మధ్య సమన్వయలోపం ఉండటం వల్లనే కోటి గ్రామ పంచాయతీ నందు ప్రజలంతా విషజ్వరాల బారిన పడుతున్నారనీ ఇప్పటికైనా ఈ పంచాయతీ పారిశుధ్యంపై మండల అధికారులు జిల్లా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## అగ్రహారం గో భూముల్లో జిల్లా కార్యాలయాలను నిర్మించాలి



ఉండి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : మండలంలోని ఎన్.ఆర్.పి అగ్రహారం పరిధిలోని 214 జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గో భూముల్లో జిల్లా కేంద్ర కార్యాలయాలను నిర్మించాలని తెలుగు యువత నరసాపురం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బురిడి రవిబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్వం మొగల్తూరు మహారాజుల పాలనా కాలంలో నిర్మించిన అగ్రహారం గ్రామంలో నివసిస్తున్న బ్రాహ్మణ కుటుంబాలకు గోవులను మేపుకునేందుకు వీలుగా స్థానిక 216 జాతీయ రహదారికి అనుకొని కోట్లాది రూపాయలు విలువచేసే భూములను కేటాయించారని తెలిపారు. ఈ భూములలో గతంలో పాలకేంద్రం, ఎఫ్.సీ.ఐ, కృషి విజ్ఞానకేంద్రం, మత్స్య పరిశోధనా కేంద్రం, 220 కెవి సబ్ స్టేషన్, ఐటిఐ కళాశాల, విత్తనాభివృద్ధి క్షేత్రం తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటుచేశారని ఆయన వివరించారు. అయితే మారుతున్న కాలానుగుణంగా సుమారు ఆరు ఎకరాల 20 సెంట్లు విస్తీర్ణంగల పాలకేంద్రం భూములు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయని వాటితోపాటు ఐటిఐ కళాశాలకు ఆనుకొని కొంత, 220 కెవి సబ్ స్టేషన్ కు ఆనుకుని మరికొంత భూమి ఉందని తెలిపారు. గోభూమిలో నిర్వహించబడుతున్న ఐటిఐ కళాశాల భీమవరం ఐటిఐగానే నడుపబడుతుందని రవిబాబు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా భీమవరంను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయటం తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారికి ఆనుకుని కోట్లాది రూపాయల విలువచేసే భూములలో జిల్లా కేంద్ర కార్యాలయాలను నిర్మిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు. కొందరు రాజకీయ స్వార్ధపరులు తమ ఆస్తుల విలువ పెంచుకునేందుకు కార్యాలయాల నిర్మాణాలకు భూమిని కేటాయిస్తామని చెబుతున్నారన్నారు. అయితే ప్రభుత్వ భూమిగా ఉన్న గోభూమిలోనే ఈ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని రవిబాబు విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులు ఈదిశగా చర్యలు తీసుకోవాలని భీమవరం జిల్లాకేంద్ర కార్యాలయాలను గో భూములలో నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## "గుడ్ మార్నింగ్ నరసరావుపేట"



నరసరావుపేట.ప్రజాపాలన :"గుడ్ మార్నింగ్ నరసరావుపేట" కార్యక్రమంలో భాగంగా.. నరసరావుపేట పట్టణంలోని 5వ వార్డు శివ సంజీవయ్య కాలనీ లో శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పర్యటించారు. ముందుగా డా. బీ ఆర్ అంబేద్కర్ , దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలను పూలమాల వేసి నివాళులర్పించారు.వార్డ్ పర్యటనకు విచ్చేసిన గౌరవ శాసనసభ్యుల వారికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలనీ లోని స్థానికులతో మమేకమై వారి సమస్యలపై ఆరా తీశారు.కాలనీ లో ప్రధానంగా డ్రెయిన్లు, శివారు ప్రాంతంలో రోడ్లు, కరెంట్ స్తంబాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా.. వెంటనే అధికారులను పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎస్సీ లు, పేదలు ఎక్కువగా నివసించే ప్రాంతంలో అన్ని వసతులు కల్పించడమే కాకుండా ప్రభుత్వ పథకాలు ఇంటింటికి ఇస్తున్నామని తెలిపారు. వార్డ్ లో 550 మందికి అమ్మఒడి, 522 మందికి పింఛన్లు, 310 మందికి ఇళ్ల స్థలాలు, 118 మందికి జగన్ అన్న తోడు, 268 మందికి చేయూత అందిస్తున్నామని తెలిపారు. లూథరాన్ చర్చ్ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ వారికి ట్యాంకర్ల ద్వారా నీరు ఇస్తామని అన్నారు.పట్టణంలో 5 వేల ఇళ్లు కట్టించే ప్రక్రియ వచ్చే వారం నుంచి ప్రారంభం కాబోతుందని తెలిపారు. పూర్తిగా ప్రభుత్వమే ఇళ్లు కట్టి ఇచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇంఛార్జిలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం లిసిబ్బందిలి , లివైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కన్న కలలు నిజమయ్యాయి

### నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



గుంటూరు.ప్రజాపాలన :గామలపాడులో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు శ్రీ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .దాచేపల్లి లోని గామలపాడులో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి , రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ , పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు , శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి , డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బోల్లా బ్రహ్మ నాయుడు , ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి , మురుగుడు హనుమంత రావు , జిల్లా పరిషత్ చైర్మన్ హెని క్రిస్టినా , గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏసురత్న , జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్లు ఇతర ప్రముఖులు పాల్గొన్నారులిప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ కలలు గ్రామ స్వరాజ్యం జగన్ గారి వల్ల సాధ్యమైందన్నారు. గ్రామల్లో సచివాలయాల ద్వారా పరిపాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చాం.. సమస్యలు అక్కడే అక్కడే పరిష్కారం చేస్తున్నామని వివరించారు. సచివాలయం వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ప్రజలకు మంచి చేస్తున్నాం... ఇవాళ ఈ వాలంటీర్లు వ్యవస్థను పక్క రాష్ట్రాల్లో అమలు చేయాలి అనుకోవడం శుభ సూచకమన్నారు. గతంలోలా అధికారులు చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సచివాలయంలో ద్వారా పూర్తి గా పాలనను ప్రజల వద్దకు తెచ్చామని పునరుద్ఘాటించారు.లిజగన్ కన్న కలలు నిజం అయ్యాయని.. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంటను గ్రామాల్లోనే కొనుగోలు చేస్తున్నామని వివారించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారానే ఇవాళ రైతులకు గిట్టుబాటు ధర అందుతుందన్నారు. గ్రామాల్లో విలేజ్ హెల్త్ సెంటర్ ద్వారా వైద్య సేవలు పూర్తిగా అందిస్తున్నాం అన్నారు. గామాలపాడును అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ.. జంగా గారు జన్మ భూమి రుణం తీర్చుకుంటున్నారు అని ప్రశంసించారు.

## అర్హులందరికీ ప్రభుత్వ ఇళ్ల స్థలాలు: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను అందిస్తుందని ఇంటి నిర్మాణానికి నిధులను కూడా వెంటనే మంజూరు చేస్తుందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బేతపూడి గ్రామానికి చెందిన తొమ్మిదిమంది లబ్ధిదారులకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇంటి పట్టాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. అర్హులైన వారు వాలంటీర్ల ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇతర సంక్షేమ పథకాల కోసం కూడా దరఖాస్తు చేసుకున్న అనంతరం ప్రభుత్వం ఆదరఖాస్తులను పరిశీలించి అర్హులైనవారికి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం రూ. లక్ష 80వేల నిధులను ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. భీమవరం నియోజవర్గంలో సుమారు15 వేల మందికి పైగా లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించి సొంతింటి కలను నిజం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులు కోరిన మేరకు ప్రభుత్వమే ఇంటి నిర్మాణ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. అందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీల పేరుతో గృహాలను నిర్మిస్తున్నామని అన్నారు. జగనన్న కాలనీలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఇప్పటికే కొన్ని కాలనీలకు పైపులైన్ సౌకర్యాన్ని, విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని శాసనసభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, తహసిల్దార్ ఏవి రమణరావు, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబరావు, కడియం వెంకటేశ్వరరావు, సమతం ఉమా మహేశ్వర్రావు, కురెళ్ళ వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారం ఉత్సవం లో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ రూరల్ ఫిబ్రవరి 15 ప్రజాపాలన ప్రతినిధి : మండలపరిధి లో ఐతవరం సహకార సంఘం అవరణలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహో త్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగ న్ మోహన్ రావు ,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, కెడి సీసీబీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ,మాజీ మంత్రివ ర్యులు వసంత నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సం దర్భంగా పాలక వర్గ సభ్యులు మద్దుకూరి వెంకట రావమ్మ , గుర్రపు వెంకట్రావమ్మ , చలమల ధనలక్ష్మీ లతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.అనంతరం ఎ మ్మెల్యేలు మొండితోక జగన్మోహనరావు వసంత కృష్ణ ప్రసాద్ గారు, జిల్లా బ్యాంకు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వ రరావు గారు కలిసి ఐతవరం సొసైటీ కి మహిళలను పాలకవర్గ సభ్యులు గా నియమించిన మాజీ హోంశా ఖ మంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావుని ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ,కెడిసిసీ బ్యాంకు సహకార సంఘం సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

# పల్నాటి జిల్లా సంబరాలకు సర్వం సిద్ధం..




నరసరావుపేట.ప్రజాపాలన :పల్నాటి జిల్లా సంబరాలకు సర్వం సిద్ధమైంది. నరసరావుపేట కేంద్రంగా.. పల్నాటి సంస్కృతి సంప్రదాయలు ప్రతిబింబించేలా.. జరగనున్న సంబరాలకు నరసరావుపేట పట్టణంలోని జిల్లా క్రీడా ప్రాంగణం ముస్తాబైనది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఈ వేడుకకు సంబంధించిన గో పూజ కార్యక్రమాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదగా నిర్వహించారు. పందెం బండలకు పూజ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రేపటి నుంచి 23 వరకు ఒంగోలు జాతి వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలతో పాటు, పల్నాటి సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా కర్రసాము, కత్తిసాము కోడి పోరు, పొట్టేళ్ల పోటీలు, కోలాటం, రాతి గుండు ఎత్తు పోటీలు, నిర్వహించనున్నామని తెలిపారు. సంబరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ , ఎస్పి విశాల్ గున్ని , నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు , రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , గురజాల ఎమ్మెల్యే మహేష్ రెడ్డి , వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరు కానున్నట్లు తెలిపారు.పలనాడు జిల్లాగా ఏర్పాటు ఐన తరుణంలో సీఎం గారికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు పల్నాడు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు వివరించారు.లిపల్నాటి వీరగాథను తెలిపేలా నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, పిల్లల కోసం పల్నాటి సంబరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా తరలివచ్చి పల్నాటి సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.

# అభయ ఆంజనేయ స్వామి నగలు మాయం కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 15:బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ కూడలిలో ఉన్న అభయఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో బంగారు ఆభరణాలు మాయం అయ్యాయి అని ఆభరణాలు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టారని పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ నీటి పారుదల శాఖ మాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దొంతు చిన్నా, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరు సాయి కల్యాణి తదితరులు ఈరోజు ఉదయం హనుమాన్ జంక్షన్ లోని అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవుని ఆశీస్సులు తీసుకుని సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం లో బంగారు నగలు మాయం చాలా దురదృష్ట సంఘటనని స్వామివారి ఆలయానికి ఇబ్బంది వస్తుందని హైవే బైపాస్ నుండి వెళ్లిపోయిందని అంత శక్తివంతమైన దేవాలయం ఇదని ఈ దేవాలయంలో స్వామివారి నగలను స్థానిక ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి 20 లక్షలు నగదు సొంత అవసరాలకు వాడుకున్నారు అని అనంతరం తాకట్టు పెట్టిన నగలు హడావిడిగా విడిపించి అధికారుల ముందు చూపించారని భక్తులు చెబుతున్నారని రికార్డుల ప్రకారం 2 నామాలు,1 హారం కనబడటం లేదని వీటిని అర్.జె.సి సమక్షంలో ఒప్పుకున్నారని



చెబుతున్నారని కనకదుర్గమ్మ ఆలయంలో మూడు సింహాలు మాయం సంఘటనలో ఆరోపణలు ఎదుర్కొన్న అప్పటి ఈవో ఏం.వీ సురేష్ బాబు కు ఈ రోజు రీజనల్ జాయింట్ కమిషనర్(అర్.జె.సి) గా ఉభయగోదావరి జిల్లాలతోపాటు కృష్ణా జిల్లాకు మంత్రి వెల్లంపల్లి ఆ అధికారిపై చర్యలు తీసుకోకపోగా పదోన్నతి కల్పించారని కమీషన్లకు కక్కుర్తిపడే బాగోతంలో తాకట్టు పెట్టే,కుదువ పెట్టే కార్యక్రమాలు.. దొంగలు దొంగలు ఊళ్ళ పంచుకున్నట్లు గా లెక్కల్లో తేడా వచ్చినప్పుడు ఇవన్నీ బయటపడుతున్నాయన్నారు. ఆంజనేయ స్వామి అనుగ్రహం తో జరుగుతున్న పాపాలన్నీ ఈరోజు బయటపడ్డాయని ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై చర్యలు తీసుకూంటామని చెప్పాల్సిన దేవాదాయ శాఖ మంత్రి దోచుకునే పనిలో చాలా బిజీగా ఉన్నారని బూతులు తిట్టే పనిలో ఉండి ఈ శాఖ పట్టులేదు - బాధ్యత లేదు అన్నారు ఈ సంఘటన లో ఎన్ని రోజుల్లో ముద్దాయిలను ను బయటకు తీసుకు వస్తారు? ఇంకెంత పోయింది అని రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మంత్రిపై ఉందని ముఖ్యమంత్రి ఈ సంఘటనపై ముద్దయిలపై ఆగ్రహిస్తారో అనుగ్రహిస్తారో చెప్పాలని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా ముద్దాయిలను చట్టపరంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ ప్రజలకు విశ్వాసపాత్రుడు ఆంజనేయస్వామి అని గడచిన 40 సంవత్సరాల చరిత్ర లో దేవాదాయ శాఖ మంత్రి పై ఇన్ని ఆరోపణలు ఎప్పుడూ రాలేదని, విజయనగరం జిల్లా లో రాముల వారి విగ్రహానికి తల తీసేశారని, ఎన్నో దేవాలయాలు నిర్మాణం చేసిన విజయనగరం కుటుంబీకులు పూసపాటి అశోక్ గజపతిరాజు గారి మీద ఈ పనికిమాలిన వెల్లంపల్లి ఆరోపణలు చేస్తారని, అంతర్వేది లో రథం తగలబెడితే చెక్క బొమ్మలే కదా మళ్లీ చేసుకోవచ్చు అని మాట్లాడుతున్నారని అభయాంజనేయస్వామి కేసులో దోషులను శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని అన్నారు.



పామర్రు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గుడివాడ సబ్ కోర్ట్ (సీనియర్ సివిల్ జడ్జి) కొల్లి వెంకట రామకృష్ణ రెడ్డి నియమించిన సందర్భంగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్ కలిసి కృతజ్ఞతలు తెలియజేసి వారి చేతుల పై వినతి పత్రాన్ని అందుకున్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది: ఎంపీడీవో కె. హేమలతా దేవి



చిలకలూరిపేట:(ప్రజా పాలన) మండలం గోపాలంవారి పాలెం లో నిర్మించినఘన పదార్థాల నిర్వహణ కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో కుమారి కె. హేమ లతదేవి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ప్రజలు తమ గ్రామాన్ని సొంత ఇంటిల భావించి శుభ్రత చేపడితేనే నూరుశాతం గ్రామ పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు. మన భవిష్యత్ తరాలకు మంచి పరిసరాలని అందించవచ్చని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ జడ.జతినదేవ్ మాట్లాడుతూగ్రామం పరిశుభ్రంగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన గ్రామం సుభిక్షంగా ఉంటుందని. పారిశుధ్యం మెరుగుకు జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా గ్రామం లోని నివాసాలు, వ్యాపార సముదాయాల నుండి %వ%నిత్యం వెలువడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి వాటిని తిరిగివర్మి కం ఎరువుగా ఎరువుగా వినియోగించుకునే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం రూపకల్పనకు రూ.380000 ప్రభుత్వ గ్రాండ్ మంజూరుఅయినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ సి పి నాయకులుతొట్టెంపూడి శీను, ప్రజారోగ్య అధికారులు, గ్రీన్ అంబాసిడర్ గ్రామ వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో వైయస్సార్సీపి అభిమానులు పాల్గొన్నారు.

## ఇటుక లోడు లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తి మృతి:



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి15: గన్నవరం మండలం ముస్తాబాదు రామవర్పపాడు - నున్న బైపాస్ రోడ్డులో లారీ , ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో విజయవాడ సింగ్ నగర్ చెందిన మేకల లోకబాబు (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ముస్తాబాద్ లో తాపీ పని నిమిత్తం వచ్చిన ముగ్గురు వ్యక్తులు, తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రక్కన నిలబడి ఉన్న వారిని వెనక నుంచి వస్తున్న ఇటుకల లోడ్ లారి , మరొక లారి ని దాటించే క్రమంలో వేగము అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి ముగ్గురు వ్యక్తుల మీదకు రావడంతో ఇద్దరు తపించుకున్నారు. మేకల లోకబాబు అక్కడికక్కడే మృతి చెందాడు, పోస్ట్ మార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లారీ డ్రైవర్ నీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు

# 19న చలో విజయవాడ జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ అనుబంధ సంఘాల పిలుపు**




కాకినాడ: ప్రజా పాలన ప్రతినిధి :కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ, కనీస వేతనం 26,000, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ రాష్ట్ర అధ్యక్షులు కిర్ల కృష్ణారావు, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 పి.ఆర్.సి తో ప్రభుత్వ ఉద్యోగులు ,2.5 లక్షల కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఎంతో మేలు జరుగుతుందని ఆశించాం అన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం నమ్మించి మోసం చేశారని , రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, ఔట్సోర్సింగ్ కార్మికుల సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానని, అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ,అందుకే ఏ ఐ టి యు సి అనుబంధ కార్మిక సంఘాల్లో ఉన్న మున్సిపల్, ఇంజనీరింగ్ ,మెడికల్, సాంఘిక సంక్షేమ హాస్టల్ సిబ్బంది, ఏపీ టూరిజం, గ్రామపంచాయతీ వర్కర్స్ ,మోడల్ స్కూల్, ఏపీఎండీసీ ,ఆర్టీసీ ,ఎలక్ట్రిసిటీ ,ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఆప్కాస్ ఉద్యోగులకు గ్రేడ్, సీనియార్టీ ప్రకారం జీతాల పెంపుదల చేయాలని మెడికల్ రంగంలో పారిశుధ్య కార్మికులకు కార్మికులకు జీవో నెంబర్ 549 ప్రకారం 16 వేల రూపాయల వేతనం జిఓ వచ్చినప్పటి నుండి మంజూరు చేయాలని, దానిని సెక్యూరిటీ గార్డ్స్ కి అమలు చేయాలని, మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కోవిడ్ ,బదిలీ, టాయిలెట్ వర్కర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించి సంవత్సరకాలం పెండింగ్లో ఉన్న జీతాలు తక్షణమే మంజూరు చేయాలని ,ఈనెల 19వ తేదీన జరగబోయే చలో విజయవాడ జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లో ఏఐటీయూసీ నగర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు :పప్పు ఆదినారాయణ, %u%.అన్నవరం జిల్లా కోశాధికారి :కామారెడ్డి బోడకొండ, పి ఎస్ నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు :బొబ్బిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ,మెడికల్ ,ఆర్ టి సి ,సెక్యూరిటీ గార్డ్స్, హాస్టల్లో వర్కర్స్, ఎలక్ట్రిసిటీ, తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రగతిపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సెంట్రల్ నియోజకవర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. మధురానగర్లోని రామాలయం వీధి, కేదార్ వారి వీధులలో రూ. 35.76 లక్షల నిధులతో నిర్మించతలపెట్టిన యూజీడీ పైపు లైన్ ఏర్పాటు పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. కాలనీలలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరింపజేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంతో వీధులు, రహదారులు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో కాలనీలలో మురుగునీటి ముంపు సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. త్వరలో మిగతా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి యూజీడీ పనులు చేపడతామని వెల్లడించారు.నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి వారం ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రగతిని నగర ప్రజలు గమనించాలని కోరారు.డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ కార్పొరేటర్లు నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మధురానగర్ ను త్వరలోనే ఒక మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, నాయకులు ఎస్.కె.బాబు, కొండలరావు, దయానంద్, వెంగయ్య, గోవింద్, మోహన్ రావు, దేవినేని శివాజీ, కోలా రమేష్, సముద్రపు గోవింద్, పిల్లి జయకృష్ణ ప్రసాద్, దేవినేని సుధాకర్, ఈఈ శ్రీనివాస్, వీఎంసీ అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఖాసీం తల్లి మృతి పట్ల సంతాపం



చందోలు(పిట్టలవాని పాలెం)ప్రజాపాలన: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఎండీ ఖాసీం గారి తల్లి మేహరున్నిసా ఇటీవల మృతి చెందారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మైనార్టీ సెక్రటరీ షేకే హుస్సేన్ చందోలు సందర్శించి ఖాసీంను పరామర్శించి అయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆయన వెంట బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు అబ్జాల్, టీడీపీ నాయకులు సైదా, మజహార్ బాషా, మీరా,అన్వార్,గౌస్,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కి నూతనంగా నియమించబడిన పాలకవర్గం ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేయాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సూచించారు. పాలకవర్గ సభ్యులుగా నియమితులైన వారిలో పేరిచర్ల సత్యనారాయణరాజు, కొప్పర్తి వీర రాఘవులు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు .కరోనా సమయంలో కూడా ఆరోగ్యశ్రీ పథకంలో కరోనా బాధితులకు ఉచితంగా వైద్యం అందించారని గుర్తుచేశారు. బ్లాక్ ఫంగస్ వ్యాధిని కూడా ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చడం జరిగిందని అన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్కులను ఏర్పాటుచేసి ప్రజలకు వైద్యాన్ని మరింతగా చేరువచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, పోలిశెట్టి దాసు, కొల్లి ప్రసాద్, కొట్టి కుటుంబరావు, తోట భోగయ్య, జవ్వాది సత్తిబాబులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్లు పథకంపై అవగాహన సదస్సు



నరసాపురం, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం అమలులో భాగముగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ మరియు గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం ప్రతి పేదవాడికి ఒక వరంలాంటిదని అన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడి గుండెల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని ఆమె అన్నారు. ప్రతి లబ్ధిదారుడు వారికిచ్చిన ఇంటి స్థలములో ఇంటిని నిర్మించుకోవడానికి ప్రభుత్వం రుణ సహాయం కూడా అందజేస్తుందని ఆమె అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని చైర్ పర్సన్ సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బర్రి జయరాజు, కేసరి గంగరాజు, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్, గృహ నిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కార్గో ఆదాయం వృద్ధి దినోత్సవం



నరసరావుపేట. ప్రజాపాలన :ఏపియస్ ఆర్టీసీ పార్శిల్ విభాగం అయిన కార్గో ఆదాయం దినోత్సవం నరసరావుపేట డిపో లో ఘనంగా నిర్వహించారు. జిల్లా డిప్యూటీ సిఎమ్ ఈ నర్రా శ్రీనివాసరావు ముఖ్య పరిశీలకునిగా హాజరై నరసరావుపేట డిపో కార్గో సెంటర్ ని సందర్శించారు. ఈసందర్భంగా సిబ్బంది మరియు హమాలీలతో జరిగిన గెట్ టు గెదర్ మీటింగ్ లో కార్గో అభివృద్ధి కి తీసుకోవలసిన జాగ్రత్తలు ఆయన తెలియజేశారు. రాబోయే రోజుల్లో కండక్టర్ కొరియర్ సర్వీసు ప్రారంభిస్తున్నామని ఆర్టీసీ బస్సు వెళ్ళే ప్రతి పల్లెటూరు కు కార్గో కొరియర్ సర్వీసు అందిస్తామని ఆయన తెలియజేశారు. వినియోగ దారుల అభీష్టం మేరకు పలు కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. జీరొ నుండి యాభై కేజీల పార్శిల్ వరకు డోర్డెలివర్ సదుపాయం కల్పించడం జరిగింది. నిరుద్యోగులకు శుభ వార్త తెలియజేస్తున్నాము. ప్రతిమండలకేంద్రంలో కార్గో ,ఏటీబీ ఏజెంట్లు గా తీసుకో వాలని నిర్ణయించడం మైనది. మీదగ్గరలోని డిపో మేనేజర్లను కలిసి విధి విధానాలు తెలుసుకోవాలని అన్నారు. ఆర్టీసీ ద్వారా మీ పార్శిల్ అతి త్వరగా గమ్యస్థానాలకు భద్రం గా చేరవేస్తా,మని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజర్లు బత్తుల వీరాస్వామి అసిస్టెంట్ మేనేజరు అన్న పూర్ణ,డి ఎమ్ ఎ పుష్ప లత పాల్గొన్నారు.

## నేటి నుండి క్రీస్తు సువార్త సభలు.



ఉండి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : మండలంలోని ఉండి గ్రామంలో వాంద్రం వెళ్లే రహదారి పక్కన పెనుయేలు ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 17వ వార్షికోత్సవ యేసుక్రీస్తు సువార్త మహాసభలు బుధవారం నుండి ప్రారంభం కానున్నట్లు కన్వీనర్ పాస్టర్ ఈద విజయ్ ప్రసాద్ తెలిపారు. ఈనెల 16, 17 ,18 తేదీలలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు ఈ సభలు ప్రారంభం కానున్నట్లు వారు తెలిపారు. .ఈ మహాసభలకు వాక్యోపదేశకులుగా రెవరెండ్ డాక్టర్ రంగరాజు, మేడిది జాన్సన్ తదితరులు పాల్గొని వాక్యోపదేశం చేయనున్నట్లు విజయ్ ప్రసాద్ తెలియజేశారు .ఉండి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ మహాసభలకు వచ్చి దైవ దీవెనలు పొంది వాక్యం వినుట ద్వారా రక్షణ పొందాలని, దేవుని రాజ్యములో ప్రవేశించాలని సభల నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. రోగుల కొరకు ఎటువంటి ప్రార్ధన అవసరతలు ఉన్న ఆత్మీయ తల్లి దాయం సునీత ప్రార్థనలు చేస్తారని ఆహ్వాన కమిటీ తెలియజేసింది.

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి15: కరోనా మహమ్మారి నుంచి త్వరగా కోలుకున్న సందర్భంగా "వైస్ ఎంపీపీ శ్రీమతి అరుమూళ్ళ రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ గంగానమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజ మరియు అభిషేక కార్యక్రమంలో పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించి, అనంతరం అక్కడ ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్కార్యక్రమంలో పాల్గొన్న మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు..



# స్టెప్పులు అదిరాయి అబ్బో!



విక్టరీ వెంకటేష్- వరుణ్ తేజ్ కథానాయకులుగా ఎఫ్-3 తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఎఫ్ -2కి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరోసారి వెంకీ - వరుణ్-తమన్నా- మెహరీన్ కాంబినేషన్ కడుపుబ్బా నవ్వించడం ఖాయంగా కనిపిస్తోంది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అవ్వాల్సిన సినిమా వాయిదా పడటంతో కొత్త తేదీకి పిక్స్పింది టీమ్.ఇక రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న లిరికల్ సాంగ్స్ ని ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే రిలీజ్ చేసిన తొలి లిరికల్ లబ్ డబ్ లబ్ డబ్బో అంటూ సాగే సాంగ్ శ్రోతల్ని విశేషంగా ఆకట్టుకుంది. పాటలోనే కావాల్సినంత పన్ ని క్రియేట్ చేసారు.తాజాగా ఈ ఒక్క పాటతోనే సినిమాకి భారీ ప్రచారం కల్పిస్తున్నారు. ఎఫ్-3 మనీ అంతం కాంటెస్ట్ ని ఏర్పాటు చేసి సినిమా ఆడియన్స్ ని మరింత రీచ్ అవుతోంది. ఈ పాటికి ఎవరి స్టైల్లో వారు స్టెప్పులు వేసి అలరించడమే టార్గెట్. తాజాగా అలాంటి వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.పాటకి తగ్గ స్టుప్పులు వేస్తూ చక్కని ఎంటర్ టైన్ మెంట్ ని అందిస్తోంది ఓ గ్యాంగ్. అలాగే కొంత మంది గాల్స్ తమదైన శైలిలో సిగ్నేచర్ స్టెప్పులతో ఆకట్టుకుంటున్నారు. పాటలోనే కావాల్సిన హాస్యం ఉండటంతో వినోద ప్రియులకు బాగా రీచ్ అయింది. ఈ కాంటెస్ట్ కి డాన్స్ ప్రియుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది.ఇక సినిమా ప్లాట్..స్టోరీపై మేకర్స్ చాలా నమ్మకంగా ఉన్నారు. అనీల్ రావిపూడి తాను అనుకున్నదాన్ని ఆన్ సెట్స్ లో పక్కాగా ఎగ్జిక్యూట్ చేయగలిగాడని యూనిట్ అంటోంది. అనీల్ కామెడీ టైమింగ్ పక్కాగా కుదిరిందని అంటున్నారు. వినోదంలో ఫ్రెష్ ఫీల్ తీసుకొచ్చినట్లు కనిస్తోంది. రొటీన్ కామెడీనికి దూరంగా వెంకీ..వరుణ్ తో డిఫరెంట్ జానర్ కామెడీని పండించినట్లు టీమ్ చెబుతుంది. దీంతో సినిమాపై అన్ని వైపుల నుంచి పాజిటివ్ వైబ్స్ కనిస్తున్నాయి. మొదటి లిరికల్ సాంగ్ తోనే సినిమాని పైకి లేపిన యూనిట్ ఎఫ్ 3 నుంచి రాబోయే రోజుల్లో ఇంకెన్నీ సమ్ థింగ్ స్పెషల్స్ ఉంటోయో వేచి చూడాలి. ఇప్పటికే టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ తో సినిమాపై అంచనాల్ని అంతకంతకు పెంచేయడం ఖాయం. వేసవి కానుకగా మే 27న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ సమయం ఉంది కాబట్టి పెద్ద ఎత్తున ప్రచారం చేయనున్నారు. కోవిడ్ థర్డ్ వేవ్ కూడా బాగా తగ్గింది కాబట్టి ప్రచారం పనులు స్పీడప్ చేసే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు.

# వరుణ్ తేజ్ “గని” రిలీజ్ డేట్ ఫిక్స్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గని. ఈ చిత్రం లో వరుణ్ తేజ్ టైటిల్ రోల్ ను పోషిస్తూ, బాక్సర్ గా కనిపింబోతున్నాడు. కొత్త దర్శకుడు కిరణ్ కొర్రపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రం చాలాసార్లు వాయిదా పడింది, ఎట్టకేలకు కొత్త విడుదల తేదీని లాక్ చేసింది. సాయి మంజ్రేకర్ కథానాయికగా నటించిన ఈ స్పోర్ట్స్ డ్రామా ఫిబ్రవరి 25, 2022న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని ఈరోజు మేకర్స్ ప్రకటించారు. ప్రఖ్యాత నటులు ఉపేంద్ర, సునీల్ శెట్టి, జగపతి బాబు, నవీన్ చంద్రలు ఘనీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సిద్ధు ముద్దా, అల్లు బాబీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి థమన్ ఎస్ సంగీతం అందించారు.

# మిర్చిలాంటి డార్లింగ్ కు ఓకే కానీ.. ఇప్పుడున్న ప్రభాస్ కి..?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ 'బాహుబలి' సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. దేశవ్యాప్తంగా వచ్చి పడిన ఫాలోయింగ్ ని.. పాన్ ఇండియా క్రేజ్ ని కాపాడుకునేలా అడుగులు ముందుకు వేస్తున్నారు. విభిన్నమైన జోనర్స్ లో సరికొత్త కథలను ఎంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.ప్రభాస్ లైనప్ లో ప్రస్తుతం పీరియాడికల్ లవ్ స్టోరీ - మైథలాజికల్ - యాక్షన్ డ్రామా - సైన్స్ ఫిక్షన్ సోషియో ఫాంటసీ - హారర్ కామెడీ.. ఇలా వేటికవే ప్రత్యేకమైన జోనర్లలో సినిమాలు ఉన్నాయి. అన్నీ బాగానే ఉన్నా ఇందులో లవ్ అండ్ రొమాంటిక్ సినిమాలు ప్రభాస్ కు ఏ మేరకు సెట్ అవుతుందనేది చర్చనీయాంశంగా మారింది.ప్రభాస్ - పూజా హెగ్డే హీరోహీరోయిన్లుగా నటించిన 'రాధే శ్యామ్' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని 2022 మార్చి 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని కలిగించింది. 1970స్ యూరప్ బ్యాక్ డ్రాప్ లో ప్రేమకు విధికి మధ్య జరిగే యుద్ధాన్ని ఇందులో చూపించబోతున్నట్లు తెలుస్తోంది.'బాహుబలి' 'సాహో' సినిమాలతో ప్రభాస్ యాక్షన్ హీరోగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఇప్పుడు 'రాధే శ్యామ్' సినిమా ఒక్క ఫైట్ కూడా లేకుండా పీరియాడికల్ ప్రేమకథగా తెరకెక్కుతోంది. గతంలో 'డార్లింగ్' 'మిస్టర్ పర్ఫెక్ట్' వంటి యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ లో ప్రభాస్ నటించిన సంగతి తెలిసిందే. అప్పటి వరకు మాస్ చిత్రాల్లో నటించిన ప్రభాస్.. ఈ రెండు చిత్రాలతో తనలో రొమాంటిక్ యాంగిల్ ని చూపించారు.ఆ తర్వాత మళ్ళీ మాస్ బాట పట్టి యాక్షన్ ఓరియెంటెడ్ సినిమాలు చేసుకుంటూ వస్తున్నారు. దాదాపు పదకొండేళ్ల తర్వాత మళ్ళీ ఇప్పుడు లవ్ జోనర్ ను టచ్ చేశారు డార్లింగ్. అయితే 'రాధే శ్యామ్' సినిమా లవ్ జోనర్ అని తెలిసినప్పటి నుంచీ.. ప్రభాస్ కు సెట్ అవుతుందా అని సోషల్ మీడియాలో నెటిజన్లు సందేహాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పదేళ్ల క్రితం యంగ్ రెబల్ స్టార్ కు ప్రేమకథలు కానీ.. ఇప్పుడు ప్రభాస్ లుక్ కి సూట్ అవుతాయా? అనే కామెంట్స్ వస్తూనే ఉన్నాయి.ఇప్పుడు ప్రభాస్ బాడీ సేఫ్ మునిపటిలా లేదనేది వాస్తవం. 'మిర్చి' సినిమా టైములో ఉన్న ప్రభాస్ కి ఇప్పుడున్న లుక్ కి చాలా తేడా ఉంది. ఇటీవల ఏపీ సీఎంతో భేటీ అయిన సమయంలో బయటకు వచ్చిన ప్రభాస్ ఫోటోలపై యాంటీ ఫ్యాన్స్ నెగెటివ్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డార్లింగ్ కు లవ్ స్టోరీలు సరిపోతాయా అనే డిష్కసన్ జరుగుతోంది

# 'భీమ్లా నాయక్' కోసం అభిమాని ఆత్మహత్య




మూడున్నరేళ్ల విరామం తరువాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. కోవిడ్ సెకండ్ వేవ్ లో థియేటర్లలో సందడి చేసిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. దీంతో మళ్లీ పవర్ స్టార్ అభిమానుల్లో కొత్త జోష్ మొదలైంది. మళ్లీ తమ హీరో సినిమాల్లో నటించడంతో అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ మూవీ తరువాత పవన్ నటిస్తున్న చిత్రం భీమ్లా నాయక్.త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే అందిస్తున్న సినిమా కావడం ఇప్పటికే విడుదలైన టీజర్ లిరికల్ వీడియోలు ఓ రేంజ్ లో వుండటంతో సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీ ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా?.. ఎప్పుడెప్పుడు చూడాలా అని అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ మూవీని ఫిబ్రవరి 25న లేదా ఏప్రిల్ 1న విడుదల చేస్తున్నామంటూ ఆ మధ్య మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ డేట్ ల విషయంలో ఎలాంటి అవ్ క్లారిటీ ఇవ్వలేదు.అయితే ఈ మూవీ రిలీజ్ విషయంలో కన్ఫ్యూజన్ నెలకొంటే ఓ అభిమాని మాత్రం ఈ మూవీ టికెట్ కోసం ఇంట్లో డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. భీమ్లా నాయక్ మూవీ అడ్వాన్స్ బుకింగ్ మొదలు కాబోతోందని అందరి లాగే తనూ ఈ మూవీని ఫస్ట్ రోజే చూడాలని భావించిన జగత్యాలలోని పురానీ పేటకు చెందిన 11 ఏళ్ల అభిమాని టికెట్ కోసం ఇంట్లో డబ్బులు అడిగాడట. ఎనిమిదవ తరగతి చదువుతున్న సదరు కుర్రాడు సినిమా టికెట్ కోసం రూ. 300 కావాలని తండ్రిని అడిగాడట.అయితే తండ్రి దినసరి కూలీ కావడంతో అంత డబ్బు ఇవ్వడానికి నిరాకరించాడట. కుర్రాడు మరీ బెట్టుచేయడంతో సరే అని చెప్పిన తండ్రి తనకు కొంత సమయం కావాలని చెప్పాడట. దీంతో మనస్తాపానికి గురైన కుర్రాడు తలుపులు వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడట. అనుమానం వచ్చి తల్లిదండ్రులు తలుపులు తెరవడంతో కుర్రాడు ఉరివేసుకుని కనిపించిందిని అది చూసి తల్లిదండ్రులు బోరున విలపించారని తెలిసింది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టుగా చెబుతున్నారు. ఊహించని పరిణామానికి కుర్రాడి తల్లిదండ్రులు షాక్ కు గురయ్యారని ప్రస్తుతం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని నెట్టింట ప్రచారం జరుగుతోంది. అభిమానం వుండాలే కానీ మరీ ఇంతలా వెర్రితలు వేసే స్థాయిలో వుండకూడదని సినిమా టికెట్ డబ్బుల కోసం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం ఏంటని పలువురు పెదవి విరుస్తున్నారు.

# సినిమా.. టీవీ ఇకపై ఏదైనా డబుల్ అంటున్న ప్రియమణి



తెలుగు ప్రేక్షకులకు ఎవరే అతగాడు సినిమా తో పరిచయం అయిన ప్రియమణి తమిళ మలయాళ సినిమాలు చేసి సౌత్ లో స్టార్ హీరోయిన్ గా నిలిచింది. 2003 సంవత్సరంలో కెరీర్ ను ఆరంభించిన ఈ అమ్మడు రెండు దశాబ్దాలు అవుతున్నా కూడా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తూనే ఉంది. హీరోయిన్స్ పాత్రలే కావాలని పట్టుకుని వేలాడకుండా తెలివిగా అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మంచి సంపాదన దక్కించుకుంటుంది.హీరోయిన్ గా దాదాపు పదేళ్ల పాటు మంచి ఫామ్ లో కొనసాగిన ప్రియమణి కి మెల్ల మెల్లగా సినిమా ఆఫర్లు తగ్గుతూ రావడంతో ఏమాత్రం మొహమాటం లేకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసేందుకు ఓకే చెప్పింది. అదే సమయంలో బుల్లి తెరపై షో లకు కూడా సిద్దం అయ్యింది. తద్వార సినిమాల్లో హీరోయిన్ గా నటించకున్నా కూడా ప్రేక్షకులకు చేరువగానే ఉంది. దాంతో ప్రియమణి కెరీర్ అలా అలా దూసుకు పోతూనే ఉంది.పెళ్లి తర్వాత సినిమాలకు ఈమె దూరం అవుతుందని అంతా భావించారు. కాని పెళ్లి చేసుకున్న తర్వాత తన సెకండ్ ఇన్నింగ్స్ ను మరింత స్పీడ్ గా తీసుకు వెళ్లుంది. ఈటీవీలో ప్రసారం అవుతున్న ఢీ షో లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈమె నటిగా కూడా వరుస సినిమాలు చేస్తూ ఉంది. తాజాగా ఈ అమ్మడు ఆహా ఓటీటీ కోసం భామ కలాపం లో నటించింది. ఆ సినిమా లో ఈమె నటనకు మంచి మార్కులు పడ్డాయి.భామ కలాపం తర్వాత ప్రియమణి కెరీర్ మరింత స్పీడ్ అందుకున్నట్లుగా కనిపిస్తుంది. క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రల కోసం ఈమెను ఎక్కువ మంది సంప్రదిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో ఈమె తన పారితోషికంను భారీగా పెంచేసిందనే వార్తలు కూడా వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మొన్నటి వరకు ఈమె పారితోషికం రోజు వారి 1.5 నుండి 2 లక్షల రూపాయల వరకు ఉండేదట.ఇప్పుడు భామ కలాపం సినిమా తర్వాత వస్తున్న బడా ఆఫర్ల నేపథ్యంలో రోజు వారి పారితోషికంను మూడు నుండి నాలుగు లక్షలకు పెంచేసిందని తెలుస్తోంది. ఈ పారితోషికంతో పాటు అదనపు చార్జీలు కూడా ఉంటాయట. అసిస్టెంట్ ఖర్చు మరియు ట్రావెలింగ్ అన్ని కలిపి మరో పాతిక వేల వరకు ఉంటుందట. అంటే రోజుకు ఈమె పారితోషికం భారీ మొత్తంలోనే పుచ్చుకుంటుంది. ఒక్క రోజుకు ఇంత పారితోషికం దక్కించుకుంటుంది అంటూ చాలా గొప్ప విషయమే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక మీదట ఈ అమ్మడు హీరో లేదా హీరోయిన్స్ కు అమ్మ గా అక్కగా లేదంటే అత్త పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్ గా నటించాలి అనే పట్టుదలకు పోకుండా భామ కలాపం వంటి సినిమా లు కథలు వస్తే ఒప్పేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. మొత్తానికి ప్రియమణి సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస ఆఫర్లతో పాటు మంచి పారితోషికంతో దూసుకు పోతుంది.

## మంచు మనోజ్ నుంచి మరో ఎమోషనల్ డ్రామా !



మంచు మనోజ్ హీరోగా ఓ కొత్త చిత్రం తెరకెక్కనుంది. రాజేంద్ర అనే కొత్త దర్శకుడు ఈ సినిమాకు దర్శకత్వం చేయనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణను కూడా డేట్స్ ఫిక్స్ అయ్యాయని తెలుస్తోంది. అయితే ఈ సినిమా ఎమోషనల్ డ్రామా అని.. సినిమాలో మంచు మనోజ్ ఒక 'రా' ఆఫీసర్ గా కనిపించబోతున్నాడని తెలుస్తోంది.కాగా మంచు మనోజ్ ప్రస్తుతం 'అహం బ్రహ్మాస్మి' అనే కొత్త సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఎప్పుడూ కొత్తదనం కోసం వైవిధ్యమైన కథలతో సినిమాలు చేస్తాడు మనోజ్. కాగా ఈ సారి కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్ తో.. 'అహం బ్రహ్మాస్మి' అనే గొప్ప స్లోగన్ ఆధారంగా నడిచే కథతో పవర్ ఫుల్ గా రీఎంట్రీ ఇస్తున్నాడు. ఈ సినిమా కోసం 'ఎమ్ఎమ్ ఆర్ట్స్' పేరుతో మంచు మనోజ్ సొంత నిర్మాణ సంస్థను కూడా ప్రారంభించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com